బాల్య వివాహాలు చట్టరీత్యాల నేరం : సీఓ విమల

విశాలాంధ్ర-యర్రగుంట్ల : శాస్త్ర సాంకేతిక రంగాలలో సమాజం కొత్త పుంతలు తొక్కు తున్న నేపథ్యంలో అక్కడక్కడ బాల్యవివాహాలు ఇప్పటికీ కొనసాగుతుండడం ఆవేదన కలిగిస్తోందని బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని మెప్మా సీఓ విమల అభిప్రాయపడ్డారు.బుధవారం స్థానిక రైల్వే గేటు సమీపంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మహిళా సంఘాల సభ్యులతో జెండర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విమల మాట్లాడుతూ లింగ వివక్ష తను తల్లిదండ్రులు విడనాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆడ, మగ తేడా లేకుండా విద్యాబుద్ధులు నేర్పించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అన్ని రంగాలలో స్త్రీ పురుషులకు సమాన హక్కు కల్పిస్తూ చట్టాలు రూపొందించిన విషయాలను ఆమె వివరించారు.

యువరైతు కుటుంబానికి రెడ్డి కమ్యూనిటి డెవలప్‌మెంట్ సొసైటీ చేయూత

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలో ఉన్న సోమిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన యువ రైతు పోచంరెడ్డి సుధాకర్ రెడ్డి అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. వీరి కుటుంబాన్ని రెడ్డి కమ్యూనిటి డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు కలిసి అతని కుటుంబాన్ని ఓదార్చి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. తరువాత భవిశ్యత్తులో వారి పిల్లల చదువులకు సహాయం చేస్తామని వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమిటి డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు సురేంద్రారెడ్డి, రాష్ట్ర కోశాధికారి ఎంవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి శివనాగిరెడ్డి, గౌరవ మహిళా సలహాదారులులు రమణి రెడ్డి, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన
అగాపె సేవలపై ప్రశంసలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని వినాయక నగర్‌లో బుధవారం అగాపె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి స్పందన లభించింది. మున్సిపల్ వైస్ చైర్మన్ వర్రా చంద్రకళ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం అగాపె ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. సమాజంలోని ప్రతిఒక్కరు తమవంతు బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. అగాపె చైర్మన్ జాన్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ఉపయోగకర కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని తమ వంతుగా సేవా భావంతో వైద్యశిబిరాన్ని నిర్వహిం చడం జరిగిందన్నారు. కాగా ఈ శిబిరంలో 200 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి పుష్పగిరి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నారు. ప్రయాణ, భోజన వసతులను కూడా భరించనున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అఖిల, భార్గవి, రేణుక, సిబ్బందితో పాటు ట్రస్టు సభ్యులు సత్యసామేలు, మాబు బాష, రిక్కి, యోహాను తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలకు కార్మికులు సిద్ధం కావాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఎఐటీయుసి 42వ జాతీయ మహా సభలు 2022 డిసెంబరు 16నుండి 20వ తేదీ వరకు కేరళలోని అలప్పుజ (అలెప్పీ)లో జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగుమస్తాన్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ కార్మికవర్గం శతాబ్ది కాలంగా అశేష త్యాగాలుచేసి సాధించుకున్న హక్కులను నిర్వీర్యం జరుగుతున్న నేపథ్యంలో ఈ మహాసభల వేదికగా చేసుకొని బిజెపి ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు కార్మికులు సిద్ధం కావాలన్నారు. సామాన్య ప్రజల జీవితాలు దుర్భరమ వుతున్నాయి. కార్పొరేట్ అనుకూల, ప్రజావ్యతిరేక విధానాలు బరితెగిం చి అమలు చేస్తున్నారు. కార్మికవర్గం, ఇతర అన్నివర్గాలతో కలిసి సమైక్య ప్రతిఘటనను నిర్మించాల్సిన ఈ మహాసభల విజయవంతాన్ని వివిధ కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ మహిళ, సంఘాలందరూ ఐక్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటానికి సమాయత్తం కావాల న్నారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేశవ, భవన నిర్మాణ కార్మికులు బెల్లంబాషా, రమేష్, వెంకటేశ్వర్లు, హసన్ వల్లి శ్రీనివాసులు, ఎర్రన్న, ఇపాల్గొన్నారు.

ఆంక్షల నడుమ ప్రొద్దుటూరుకు చేరుకున్న ప్రవీణ్‌రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ జీ.వి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పోలీసుల ఆంక్షల నడుమ ప్రొద్దుటూరుకు చేరుకున్నారు. ప్రవీణ్‌కుమార్ రెడ్డి రాక సంధర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున గవిని సర్కిల్ వద్దకు చేరుకున్నారు. టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌రెడ్డి ప్రొద్దుటూరు గవిని సర్కిల్ వద్దకు చేరుకోవడంతో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పొందూరు రాజేష్‌నాయుడు, వెంగళాయి పల్లె శ్రీనివాసులు, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్, తేదేపా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అంనతరం అమ్మవారిశాలలో పూజలు నిర్వహించారు. షా హుస్సేన్ దర్గాలో ప్రార్ధణలు చేశారు. బొల్లవరం చర్చిలో ప్రార్ధణలు నిర్వహించారు. అనంతరం వైఎంఆర్ కాలనీలోని తన స్వగృహానికి ప్రవీణ్‌కుమార్ రెడ్డి చేరుకున్నారు.

పాపాగ్నినదిపైకి మళ్ళీ నిలిచిపోయిన రాకపోకలు

విశాలాంధ్ర - కమలాపురం : మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టుకు వరద నీరు చేరడంతో అందులో భాగంగా కమలాపురం సమీపంలోని పాపాగ్ని నదిపై అప్రోచ్ రోడ్డుపైకి వరద నీరు ఎక్కువ చేరడంతో స్థానిక ఎస్సై చిన్న పెద్దయ్య ముందస్తు జాగ్రత్తలు భాగంగా వాహనాలు దారి మళ్ళించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాలు కమలాపురం కాజీపేట రహదారి మార్గం గుండా కడప చేరుకుంటాయని తెలిపారు. ఈ విషయాన్ని నగర ప్రజలు ప్రయాణికులు గమనించగలరని తెలిపారు.

ఫ్యాక్షన్‌కు దూరం-అభివృద్ధి వైపు పయనం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కొండాపురం: ఫ్యాక్షన్‌కు దూరంగా నియోజికవర్గం అభివృద్ధి వైపు పయనిస్తుందని జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఫ్యాక్షన్‌తో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడంతో 2019 ఎన్నికల్లో ప్రజలు ఫ్యాక్షన్ నాయకులను దూరం పెట్టి అత్యధిక మెజార్టీతో గెలి పించారని, అందుకు తగ్గట్టుగా నియోజికవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని గడప గడప మన ప్రభుత్వం కార్యాక్రమంలో భాగంగా మండలంలోని ఓబన్నపేట సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నా యా, వాలంటీర్స్, సచివాలయం సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా పలువురు గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల పూర్తిగా నష్టపోయామని, భూములు లేక పనులు లేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం నుండి అందాల్సిన రూ.3.25లక్షల పునరావాసా ప్యాకేజి అందలేదని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. తొందర్లోనే ప్యాకేజీ అందచేస్తామని ప్యాకేజీ అందితేనే ఓట్లు వేయండి అని పేర్కొన్నారు. అభివృద్ధి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని, ఎవరు ఎన్ని చేసిన 2024ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గండ్లూరు నారాయణరెడ్డి, ఓబన్నపేట ప్రతాప్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, చౌటిపల్లి లింగేశ్వరరెడ్డి, పోట్టిపాడు నవజ్యోత్ రెడ్డి, అనంతపురం పెద్దిరెడ్డి, ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన : టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో రాక్షస పాలన జరుగుతుందని కనుచూపు మేరలో అభివృద్ధి కనపడడం లేదని హామీల విషయంలో మాట తప్పి మడమ తిప్పిన జగన్ పాలనను పక్కనపెట్టి ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ రాక్షసానందం పొందుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ పేర్కొన్నారు. కడప నగరంలోని 23వ డివిజన్ నాగరాజుపేటలో డివిజన్ యూనిట్ ఇంచార్జ్ కాలి ఆంజనేయులు ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ అధికారంలోకి వస్తానే నిరుద్యోగ వ్యవస్థ నిర్మూలిస్తామని ఇప్పటివరకు ఏ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 లో చంద్రబాబు ప్రభుత్వం వస్తుందని ప్రజలందరికీ అన్ని విధాల సంక్షేమం అభివృద్ధి జరిగేలాపరిపాలన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 23 డివిజన్ ఇంచార్జ్ దండు అనిల్ కుమార్, 23 డివిజన్ యూత్ నాయకుడు రవి శంకర్ దండు, 23వ డివిజన్ దండు అశోక్ కుమార్, ప్రధాన కార్యధర్శి గాలి రామయ్య, మైనార్టీ ఉపాధ్యక్షుడు అమీర్‌భాష, కన్నా, సాయి, జగన్, హర్ష, భారత్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు రైతుల గోడు పట్టదా: సీపీఐ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప జిల్లా కలెక్టర్‌కు రైతుల గోడు పట్టదా అని సీపీఐ ఏరియా సమితి కార్యదర్శి పి.సుబ్బరాయుడు, రాజుపా ళెం మండల కార్యదర్శి నాగరాజులు ప్రశ్నించారు. మండాస్ తుఫాన్ మూలంగా రైతులు వేసిన ముదిరేటు పంటలైన మినుము, పెసర, పత్తి పంటలు వేసిన రైతులు తీవ్ర నష్టం చవిచూస్తున్నారని రాజుపాళెం మండలంలోని కొర్రపాడు గ్రామంలో సీపీఐ బృందం పర్యటనలో తేలిందన్నారు. మండాస్ విపత్తుతో ప్రతి రైతు ఎకరాకు రూ.40వేల నుండి రూ.80వేల వరకు నష్టపోయారన్నారు. ఈ విపత్తుపై జిల్లా కలెక్టర్ గాని, మండల వ్యవసాయ అధికారులు కానీ, రెవెన్యూ అధికారులు ఎటువంటి సర్వేలు చేపట్టకపోవడంతో 5రోజులుగా పంట కుళ్ళిపోతుందని వచ్చిన కాడికన్న గృహవసరాలకు ఉపయోగపడుతుందని ఇక్కడి రైతులు కుళ్లిన పంట నుంచి విత్తనాల సేకరణ చేపడుతున్నారని ఇంతకన్నా దౌర్భాగ్య పరిస్థితులు ఉంటాయా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పంట కాల్వలకు నీరు వదలక పోవడం మూలంగా 14కిలోమీటర్ల నుంచి నీటి సరఫరా కష్టమవుతుందన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి స్పందించి అధికారులచే సమస్యలు పరిష్కరించాలని వారు తెలిపారు. ఈ పరిశీలనలో రైతులు నారు బాలిరెడ్డి, దొంతిరెడ్డి బిసాంబిరెడ్డి, సీపీఐ నాయకులు దుద్దికుంట సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తగ్రూపును నిర్ధారించుకోవాలి

విశాలాంధ్ర-లింగాల: జీవితంలో ప్రతి ఒక్కరూ రక్తగ్రూపును నిర్ధారించుకోవాలని వక్తలు పేర్కొన్నారు. మండ లంలో కోమన్నూ తల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి, మథర్ థెరిస్సా క్లీనికల్ ల్యాబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మన ఆరోగ్యం - మన చేతిలో అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం దాదాపు 110 మంది విద్యార్థిని విద్యార్థులకు రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారి వారి రక్త గ్రూపులు తెలియజేశారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి జీవితంలో రక్తం గ్రూప్ చాలా విలువైనదని, ప్రతి ఒక్కరు వారి వారి రక్తం గ్రూప్ ఖచ్చితంగా తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆపదలో ఉన్నవారి కోసం రక్తదానం చేయాలన్న, ఏదైనా అత్యవసర పరిస్థితులలో రక్తం ఎక్కించుకోవల సిన అవసరం వచ్చినా అటువంటి సమయాల్లో రక్తం గ్రూప్ తెలుసుకుని ఉంటే ఆ విలువైన సమయంలో ప్రాణాలు కాపాడటానికి, ప్రాణాలు నిలబెట్టుకోవడా నికి రక్తం గ్రూప్ తెలుసుకుని ఉండటం వలన ఎంతో ఉపయోగకరమన్నారు. రక్తహీనత బారిన పడకుండా ప్రతి ఒక్కరు ఆకు కూరలు, పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకొంటూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం లో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయురాలు మల్లేశ్వరి, యశ్వంతి, ఉమా, సేవాసమితి సభ్యులు మథర్ థెరిస్సా క్లీనికల్ ల్యాబ్ టెక్నీషియన్ ఇస్మాయిల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థినికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : సిద్దవటం మండలంలోని ఉప్పరపల్లె గ్రామం వద్ద ప్రధాన రహదారిలో బుధవారం ఒంటిమిట్ట గ్రామం నుండి బద్వేల్‌కు ఆటోలో ప్రయాణిస్తున్నారు. అయితే ఆటోకు ఆవు అడ్డం రావడంతో దాని తప్పించేందుకు బ్రేక్ వేయడంతో ఆటోలో ఉన్న విద్యార్థిని మోదగల చందన అనే టెన్త్ విద్యార్థిని కింద పడి లేచి వస్తుండడంతో వెనుక నుండి సిమెంటు లారీ ఢీకొని కాలు, చేయిపై ఎక్కడంతో మోదగల చందనకు తీవ్ర గాయాలై తీవ్ర రక్తస్రావం జరిగింది. హుటాహుటిన 108కు ఫోన్ చేయడంతో వారు కుటుంబీకులు, బంధువులు రిమ్స్‌కు తరలించారు. అక్కడి డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రెఫర్ చేశారు. లారీడ్రైవర్ అశ్రద్ధ వలన ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

తంబళ్లపల్లె ట్రెజరీలో భారీ కుంభకోణం

రూ.23.73 కోట్ల అక్రమాలకు గుర్తింపు- సబ్ ట్రెజరీ ఖజానాధికారి జీవానందం చేతివాటం
ముగ్గురు ఎస్టీఓ అధికారులు, ఇద్దరు ఆడిటర్లపై కేసు నమోదు.. సస్పెన్షన్

విశాలాంధ్ర- బి కొత్తకోట : అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి సబ్ ట్రెజరీ కార్యాలయంలో భారీ కుంభకోణం తెలుగు చూసింది ఏకంగా ఆదాయ పన్ను శాఖ ఋరిడి కొట్టించారు ఆ శాఖ అధికారులు నకిలీ క్లెయిమ్ తో దాదాపు 23.73 కోట్లు అక్రమాలు జరిగినట్లు వెలుగు చూసింది అక్రమాలకు పాల్పడిన ఉమ్మడి జిల్లా చిత్తూరు ట్రెజరీ ఖజానాధికారిగ పని చేసిన ఇప్పుడు తంబళ్లపల్లి సబ్ ట్రెజరీ లో నిధులు నిర్వహిస్తున్న జీవానంద ఇతనికి సహకరించి తంబళ్ల పల్లి లో ట్రెజరీలో ఎస్టీవో పనిచేస్తున్న బాల మురళి మదనపల్లి ట్రెజరీ లో ఎస్టిఓగ పని చేస్తున్న శ్రీనివాసులు పుంగనూరు ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటడ్ గా పని చేస్తున్న జీవానంద ప్రవేట్ ఆడిటర్లు ఇద్దరూ సస్పెన్స్ గురయ్యారు వీరుపై కేసు కూడా నమోదు అయినట్లు ట్రెజరీ అకౌంటెంట్ తెలిపారు ట్రెజరీ అధికారి జీవానంద సహకరించిన ఎస్ టి వో లు ఇద్దరూ ఆడిటర్లు గత కొంతకాలంగా పక్కా ప్రణాళికతో నకిలీ క్లైములు ప్రవేశపెట్టి భారీ కుంభకోణానికి పాల్పడ్డారు ఇది కాకుండా మదనపల్లి పీలేరు, పుంగనూరు కార్యాల యాల్లో కూడా నకిలీ సర్టిఫికెట్లు పెట్టి మోసాలకు పాల్పడినట్లు ఐటీ శాఖ అధికారులు కనుగొన్నట్లు సమాచారం మొత్తానికి ఇంత పెద్ద ఘరానా మోసం ఆదాయపు పన్ను శాఖలోనే ఆ శాఖ అధికారులు అక్రమాలు చేస్తూ ఉంటే ఇంతకాలం పై అధికారులు ఎందుకు గమనించలేక పోయారు అక్రమాలు వెనక ఎవరెవరు హస్తముంది కోణంలో విచారిస్తున్నట్లు సంబంధింత అధికారులు తెలిపారు మొత్తానికి 23.73 కోట్లు అక్రమాలుకన్నఇంకా పెద్ద మొత్తంలో అక్రమాలు జరిగి ఉంటాయి అని లోతైన దర్యాప్తు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

అరాచకాలను సీఎం జగన్‌కు వివరిస్తా: ఎమ్మెల్సీ బీటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతంలో జరుగుతున్న అరాచకాలను తాను ఈ నెల 25వ తేదీన సీఎం జగన్‌కు వివరిస్తామని టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవి స్పష్టంచేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో మట్కా జూదం విచ్చలవిడిగా జరుగుతోందని, ఈ విషయమై ఎన్నోసార్లు పోలీస్ అధికారులకు విన్నవించినా వారు తగు చర్యలు చేపట్టడంలో విఫలమవ్వడమే కాక. ఇదే విషయమై మేము ప్రెస్ మీట్ పెట్టి ప్రజలకు తెలియజేసినందుకు,కడప పార్లమెంట్ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ తప్పుడు కేసు బనాయించడం అప్రజాస్వామిక చర్య అన్నారు. జిల్లా ఎస్పీ అంబురాజన్ కు మట్కాపై ఫిర్యాదు చేస్తే మాటకా జరుగుతున్నట్లు ఆధారముందా అని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పులివెందుల పట్టణంలో ఏ వీధిలో కెళ్లినా మటకా గురుంచి అడిగితే అందరూ చెప్తారన్నారు. ఈ నెల 25 న పులివెందులకు విచ్చేస్తున్న సియం వై.యస్ జగన్ ను కలుస్తానని, పులివెందులలో జరుగుతున్న అరాచకాలపై వివరిస్తామని, అందుకు పూర్తి సమాచారం కూడా అందజేస్తామన్నారు. .ఇలాంటి కేసులు ఎన్ని పెట్టినా బయపడేది లేదు. రాబోయేది తెలుగుదేశం పార్టీదేనని ఈ విషయాన్ని అధికారులు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటా అని తెలిపారు.

గృహ నిర్మాణశాఖ మంత్రి రాజీనామా చేయాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్‌పార్టీ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్ర ఆవాస్ యోజనా పథకం కింద మూడేళ్లలో దేశవ్యాప్తంగా 97,67,825 ఇళ్లు నిర్మించారని, ఆంధ్రప్రదేశ్‌లో కేవలం ఐదు ఇళ్లు మాత్రమే నిర్మాంచారన్నారు. ఆ మేరకు కేంద్ర మంత్రి లోక్‌సభకు రాతపూర్వక సమాధానమిచ్చారన్నారు. దీన్ని బట్టి చూస్తే ఇంత చేతకాని దద్దమ్మ ప్రభుత్వం మరొకటి లేదని వెల్లడించారు. కేంద్ర సహాయక మంత్రి స్వాతి నిరంజన్ జ్యోతి లోక్‌సభలో ఇచ్చిన రాతపూర్వక సమాధానం మేరకు ఏపీలో జగన్‌రెడ్డి ప్రభుత్వం కేవలం ఐదు ఇళ్లు మాత్రమే నిర్మించారని చెప్పడం సిగ్గుచేటన్నారు. పేదలు సొంతిళ్లు నిర్మించుకోవడం కష్టమని భావించిన కేంద్రం ప్రభుత్వమే పేదలు ఇళ్లు నిర్మాంచాలనే భావనతో 1975లోనే నాటి ప్రధాని ఇందిరాగాంధీ 20సూత్రాల ఆర్థిక కార్యక్రమం ద్వారా పేదలందరికి ఇళ్లు అనే అంశం చేర్చారన్నారు. 2004-14 మధ్య పదేళ్ల కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికైనా సీఎం జగన్ మేనిపెస్టోలో రూపొంచిన విధంగా అర్హులందరికీ ఇళ్లు నిర్మించాలని కాంగ్రెస్‌పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

అక్రమ కట్టడాలను కూల్చివేయకపోతే కోర్టును ఆశ్రయిస్తాం : సిపిఐ

విశాలాంధ్ర-బద్వేల్ : సిపిఐ బద్వేలు పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక బద్వేల్ మున్సిపాలిటీలో ఆక్రములకు గురైన వాగులు, వంకలు మోరీలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఎన్హెచ్67 నేషనల్ హైవే మోరీలను సైతం పగలగొట్టి వ్యాపార కాంప్లెక్సు కడుతూ వంకలు వాగుల్లో ఆక్రమించి అపార్ట్మెంట్లు కడుతున్న రెవెన్యూ యంత్రాంగం కానీ మున్సిపాలిటీ యంత్రాంగం కానీ నేషనల్ హైవే 67 యంత్రాంగం కానీ పట్టించుకోకుండా గాలికి వదిలేయడం వలన అక్రమార్కులు రెచ్చిపోయి అధికార దర్పం ధన బలం ఉండటం కారణంగానే వారి జోలికి పోలేదని పట్టణంలో మాట్లాడుకుంటున్నారని. నీరు పోవడానికి ఏమాత్రం అవకాశము లేకుండా మొత్తం కాలువలను పూడ్చి అపార్ట్మెంట్లు కట్టడం వల్ల చిన్నపాటి వర్షం వచ్చినా కూడా బద్వేల్ పట్టణం జలమయం అవుతుందన్నారు. ఇప్పటికైనా ఆక్రమించి కట్టిన అక్రమ కట్టడాలను తొలగించకపోతే కోర్టు ఆశ్రయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి జకరయ్య, సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, పట్టణ కార్యదర్శి పి బాలు, సహాయ కార్యదర్శి జిఎల్ నరసింహ, కార్యవర్గ సభ్యులు సంజీవ్, పెంచలయ్య, కె బాబు తదితరులు పాల్గొన్నారు.

17న బీసీ భవన్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక ఎంబీసీ కార్యాలయంలో నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రసూల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లాలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్ జిల్లా కేంద్రం కడప నగరం నడిబొడ్డున పాత రిమ్స్ నందు సీఎం జగన్ బీసీ ల కోసం 20 సెంట్లు స్థలం కేటాయించగా కడప పార్లమెంట్ సభ్యులు వైస్ అవినాష్ రెడ్డి ఎంపీ నిధుల నుండి 5 కోట్ల డెబ్బై లక్షలు మంజూరు చేశారన్నారు. కావున ఈ నెల 17వ తేదీ శనివారం ఉదయం 10 గంటల కు పాత రిమ్స్‌లో బీసీ భవన్‌కు ఎంపీ అవినాష్ రెడ్డి డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, కడప నగర మేయర్ సురేష్ బాబు, కమలాపురం ఎంల్ఏ రవీంద్ర నాథ్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన బీసీ సభ జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని నూర్‌బాష్ దూదేకుల మా బీసీ సోదరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పగిడాలా పెద్దన్న, జిల్లా అధ్యక్షులు కె మహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగూరు కుళాయిప్ప, జిల్లా కోశాధికారి సిద్దయ్య, సాయి ఉస్సేన్, బారా ఉస్సేన్ అలీ బాషా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలి: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రభుత్వ సేవల ను ప్రజలకు మరింత మెరుగ్గా అందించాలనే తపనతో రూపొందించబడినదే "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమని పేద ప్రజలు సంక్షేమ పథకాలను అందిపుచ్చు కోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. బుధవారం నగరంలోని 39వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ షేక్ షాబాన, డివిజన్ ఇంచార్జ్ షేక్ కమాల్ బాషా ఆధ్వర్యంలో అక్కాయపల్లి సచివాలయం-2 పరిధి లోని రకీబ్ షావలి దర్గా, రామకృష్ణ స్కూల్ వద్ద గల పలు వీధులలో పర్యటించారు. పథకాల లబ్ధి సమా చారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో 39 వ డివిజన్ కార్పొరేటర్ షేక్. షాబాన, డివిజన్ ఇంచార్జ్ షేక్. కమాల్ బాషా, మార్కెట్ యార్డు కమిటీ వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి, డీఈ వేణుగోపాల్, మాసీమ బాబు, నారపురెడ్డి సుబ్బారెడ్డి, బండారు శివకేశవ, ఎన్ఆర్ఐ తోటకృష్ణ, తుమ్మలకుంట శివశంకర్, దాసరిశివ, పసుపులేటి మనోహర్, సయ్యద్ హాజరత్ పీరన్ (మున్నా), నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ పాల్గొన్నారు.

ప్రజల ఇబ్బందులను గుర్తించని అధికారులు
సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర - కమలాపురం : తాడిపత్రి -కడప ప్రధాన జాతీయ రహదారికి కమలాపురం పాపాగ్ని అప్రోచ్ రోడ్డు నిర్మాణం నాసిరకంగా జరగడంతో చిన్నపాటి వర్షం పడ్డ వచ్చే నీటికే రాకపోకలకు అంతరాయం కలుగుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతుంటే ఆర్ అండ్ బి అధికారులు నిద్రావస్థలో ఉన్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మండి పడ్డారు. బుధవారం స్థానిక కమలాపురంలో సిపిఐ కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి గంగా సురేష్‌లతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ సంవత్సరం క్రితం కురిసిన భారీ వర్షాలకు కమలాపురం ఫ్లైఓవర్ బ్రిడ్జి కుంగిపో వడంతో విపత్తు కారణంగా అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ఆరు కోట్ల 35 లక్షల రూపాయల నిధులను కేటాయించి అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేసిన మూడు నెలలు గడవక ముందే మళ్లీ కురిసిన వర్షాలకు అప్రోచ్ రోడ్డు పూర్తిగా కొట్టుకుపోవడంతో ఆరు కోట్ల 35 లక్షల రూపాయలు ఏటిపాలైందని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. అప్రోచ్ రోడ్డు పోయిన వెంటనే ఆగమేఘా ల మీద మట్టి తోలించి చేతులు దులుపుకున్న ప్రజాప్రతినిధులు ఎవరు తినకుండానే చెరువులోని చేపలు ఏమయ్యాయి అన్న చందంగా కాంట్రాక్టర్ పైన ఎటువంటి చర్యలు తీసుకోకుండా కమిషన్ల కాశపడి ప్రజలను విస్మరించడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పదేపదే అప్రోచ్ రోడ్డు నిర్మాణం దెబ్బతింటున్న శాశ్వత పరిష్కారం చూపించడంలో ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అప్రోచ్ రోడ్డు నాసిరకంగా నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూతన బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు.

ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రక్షణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పల్లెకొండు సంప త్, చైతల్య ఆధ్వర్యంలో స్థానిక అంధుల పాఠశాల శంకరాపురం నందు ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిధులుగా కడప నగర మేయర్ కొత్తమద్ది సురేష్ బాబు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పాల్గొని పాస్టర్ ఎలిశా ప్రార్థనతో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ డిసెంబర్ మాసంలో ప్రభువైన యేసుక్రీస్తు వారి జన్మదిన సందర్భంగా ముందస్తుగా ప్రజలందరి కీ శుభాలు పలుకుతూ సెమి క్రిస్మస్ జరుపుకుంటారు. ఆ ప్రభు వైన యేసుక్రీస్తు వారి ఆశీర్వాదాలతో ప్రజలంతా సుఖ సంతో షాలతో ఉండాలని నగర ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం అంధులకు విందు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, ఉమమ్మ, రత్న కుమారి, సి.హెచ్ వినోద్ కుమార్, సింధు, చైతన్య, శ్యాంసున్, జాషువా, సునీల్, రత్న, కారుణ్య, వినత, జాతస్య, తదితరులు పాల్గొన్నారు.

పెన్నాకు క్రమంగా పెరుగుతున్న నీటి విడుదల

విశాలాంధ్ర -మైలవరం : మాండూస్ తుఫాన్ కారణంగా కురుసిన వర్షాలకు మండల కేంద్రమైన మైలవరం లో ఉన్న తాతిరెడ్డి నరసింహా రెడ్డి జలాశయం నుండి పెన్నా నదికి గురువారం సాయంత్రం నుండి ఏడు వేల క్యూస్కెక్కుల చొప్పున నీటిని విడుదల చేసినట్లు జలాశయం అధికారి గౌతమ్ రెడ్డి విలేఖరులకు తెలిపారు. ఎగువన ఉన్న ఎద్దుల ఈశ్వర్ రెడ్డి జలాశయం నుండి మైలవరం జలాశయం కు నీటి విడుదల కొనసాగుతుందని తెలిపారు.అందువల్ల , నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నీటి విడుదల ఇంకా పెరిగే అవకాశం ఉందని పరివాహక ప్రజలు పిల్లలను నది పరిసరాలలోకి రాకుండా తల్లితండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



వైసీపీ ప్రభుత్వ అరాచకాలకు కాలంచెల్లు: ఎమ్మెల్సీ బీటెక్ రవి

విశాలాంధ్ర-వేంపల్లె: వైసీపీ ప్రభుత్వ అరాచకాలకు కాలం చెల్లిందని టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవి తీవ్రస్థాయిలో విమర్శించారు. వేంపల్లె మండలం వీరన్నగట్టుపల్లి, ఇడుపులపాయ గ్రామాలలో బుధవారం మండల కన్వీనరు రామమునిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అన్న కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఒక్కచాన్సు అంటూ అధికారం చేపట్టిన జగన్ పాలన చూసి రాష్ట్ర ప్రజలందరూ ఇదేం ఖర్మ అంటున్నారన్నారు. మోసపూరిత వాగ్దానాలతో జగన్ గద్దెనెక్కారని, పాలనా పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ఛీదరించుకుంటున్నారని, ఇదే మా ఖర్మ అంటూ జగన్‌కు శాపనార్థాలు వల్లిస్తున్నారన్నారు. ప్రతి పథకానికి బటన్ నొక్కడం జగన్‌కు ఆనవాయితీగా మారిందని, అయితే అది ఉత్తుత్తి బటనేనని ప్రజలకు స్పష్టమైందన్నారు. అలాగే విద్యార్థులు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల ప్రజలకు ఏవేవో ఆశలు చూపించడంతో అందరూ నమ్మారారన్నారు. వైసీపీ అధికారం చేపట్టి మూడేళ్లయినా ఇంత వరకు ఒక పరిశ్రమ రాలేదన్నారు. సున్నపురాళ్ల కొత్తపల్లె సమీపంలో గతంలోఎంతో ఆర్భాటంగా ప్రారంభిం చిన ఉక్కు పరిశ్రమ జాడలేకుండాపోయిందన్నారు. ఇంత వరకు తట్టెడు మట్టి పోయలేదు తీయలేదని వారు ఎద్దేవాచేశారు. రైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, అలాగే విద్యార్థులు కూడా ఎన్నో అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఇక మహిళలు కూడా ఈ సారి వస్తే వైసీపీ నాయకులకు బాగా బుద్ధిచెబుతామని అంటున్నట్లు వారు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు కష్టాలు చెప్పనలవికాదన్నారు. వీరిపై నమ్మకంలేకనే ఇటీవల బోధనేతర పనుల ముసుగులో వారి తొలగించినట్లు తెలుస్తోందన్నారు. చంద్రబాబు చేపట్టిన ఇదేమఖర్మ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-గోపవరం : మండలంలోని రాచాయపేట షాలోమ్ ప్రార్థనా మందిరంలో బద్వేలు ఫాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నగర కార్పొరేషన్ చైర్పర్సన్ గానుగపెంట రమణమ్మ పాల్గొని మాట్లాడారు. అంత కు ముందు ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి అంద రూ ముందస్తు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్ర మంలో అసోసియే షన్ అధ్యక్షుడు శ్యామూల్, ఉపాధ్యక్షుడు విజయ కుమార్, కార్యదర్శి మునిరాజు, ట్రెజరర్ కుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-రాజుపాళెం : మండలంలోని తొండలదిన్నె గ్రామంలో చైల్డ్ ఫర్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ ఎంపీటీసీ సుభాషిణి, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ చెమికల కొండారెడ్డి, సర్పంచ్ ఉప్పలపాటి సంధ్యారాణి, జనార్ధన్ రెడ్డి, వెంకటరామిరెడ్డి సహ కారంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వ హించారు. ఇందులో అక్కడికి వచ్చిన గ్రామస్తులకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. గ్రామస్తుల కు డాక్టర్లు మంజుల, సుప్రజ వైద్య పరీక్షలు చేశారు. హెచ్ఐవీ, టీబీ వ్యాధుల లక్షణాలు, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలోశ్రావణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నాసిరకం పనులను పరిశీలించండి: సీపీఐ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల ప్రాంతంలోని జువారి సిమెంటు పరిశ్రమ యాజమాన్యం చేపట్టిన విద్యుత్ టవర్ల నిర్మా ణం పనులలో నాణ్యతపై సంబంధిత అధికారులు పరిశీలన జర పాల్సిన అవసరం ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ స్థానిక ట్రాన్స్‌కో విభాగంలోని కొందరు అధికా రులు సదరు కాంట్రాక్టరుతో లాలూచీ పడి నిబంధనలకు విరు ద్ధంగా పనులను కొనసాగిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. భవి ష్యత్‌లో ఈ టవర్ల ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉన్నందునఅధికారులు స్పందించి పరిశీలన జరపాలని కోరారు.

ఇదేం ఖర్మ పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-కొండాపురం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అందువల్ల తెలుగుదేశం పార్టీ ఇదేం ఖర్మ అనే నినాదంతో ప్రజల్లోకి ప్రభుత్వ వైఫల్యాలు తీసుకెళ్తున్నామని దానికి సంబంధించి పోస్టర్‌ను విడుదల చేశామని తెలుగుదేశం పార్టీ నాయకులు గోరుశెట్టి బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నరసింహారెడ్డి, గిరీష్, చరణ్; నాగిరెడ్డి పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, తోమాస్ రెడ్డి చిత్త దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు ఎల్. ప్రసాదరెడ్డి, జి.శ్రీకాంత్ రెడ్డిలు బద్వేల్ పట్టణంలోని ఫాతిమా చర్చి, నందిపల్లెలోని ఆర్‌సిఎం చర్చి పరిధిలోని వివిధ గ్రామాలలో ఉంటున్న రెండు వందల అరవై మంది వృద్ధులకు క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వృద్ధులు సంతోషంగా వారి శేష జీవితాన్ని గడపాలి అంటే ఇలాంటి ప్రోత్సాహకాలను దాతలు అందించినప్పుడే వారు మానసికోల్లాసాన్ని కలిగి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ బాల సుందరం, రెవరెండ్ ఫాదర్ విజయ రావు గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు పాల్గొని సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వివాహ వేడుకల్లో వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పట్టణ పరిధిలోని ఎస్‌సిఎస్ఆర్ కల్యాణ మండపం నందు బుధవారం జరిగిన వివాహ వేడుకల కు వైసీపీ నాయకులు హాజరయ్యారు. హెడ్ కానిస్టేబుల్ చంద్ర శేఖర్ రెడ్డి కుమార్తె సుప్రజ రెడ్డి శ్రీనాథ రెడ్డిల వివాహం జరిగిం ది. ఈ వివాహానికి హాజరైన వైసీపీ ముఖ్య నాయకులు వైఎస్ భాస్కర్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి, బయపు రెడ్డి, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డిలువధూవరులను ఆశీర్వదించారు.

నేడు వేంపల్లె ఐటిఐలో జాబ్ మేళా

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలోని కందుల ఓబుల్ రెడ్డి చారిటిస్ ఐటిఐలో గురువారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు చెప్పారు. ఆయన మాట్లాడుతూ బెంగళూరు లోని ఇనోదయ ప్రైసిపేరెట్ ప్రయివేటు లిమిటెడ్ ఏజెన్సీ వారు బెంగళూరు లోని 20 ప్రముఖ కంపెనీలతో సమన్వయం చేసుకొని ఆయా కంపెనీలకు వివిధ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసుకోవడానికి వేంపల్లె ఐటిఐకి వస్తున్నారన్నారు. పదోతరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ డిప్లమా మరియు డిగ్రీ చేసిన నిరుద్యోగ అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు తో ఇంటర్వ్యూకు హజరు కావచ్చు అని జీతా భత్యాలు అనుభవ కంపెనీ ప్రాధాన్యతను బట్టి ఉంటుందని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు 15వ తేది ఉదయం 9 గంటలకు వేంపల్లె ఐటిఐకి వచ్చి ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

బినామీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ ఉద్యోగం చేస్తే వస్తున్న జీతం చాలలేదను కున్నారో లేక కోట్లుకు పడగెత్తాలనుకున్నారో కానీ ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకునే విద్యుత్ శాఖ అధికారులు ఉద్యోగాన్ని చుట్టపు చూపుగా చేస్తూ కాంట్రాక్టర్ల అవతారం ఎత్తారు.. అది కూడా మీ సొంత జిల్లా కడప జిల్లాలోనే ఈ వ్యవహారం నడుస్తోందంటూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య ముఖ్యమంత్రికి రాసిన బహిరంగ లేఖలో ఘాటుగా విమర్శించారు. ఇంకా ఆ లేఖలో జమ్మలమడుగు నియోజకవర్గం ఎర్రగుంట్ల మండలంలో ఉన్న జువారి సిమెంట్ పరిశ్రమకు విద్యుత్ సరఫరా కోసమై 33 కేవిఎంప్లస్ 9 లైన్ టవర్ల వర్క్ ఆర్డర్ కోసం ఎటువంటి ప్రకటన చేయకుండా అధికారులే కాంట్రాక్టర్ల అవతారం ఎత్తారు. ఈ పనుల కోసం పరిశ్రమ వారితో ఎర్రగుంట్ల విద్యుత్ శాఖ అధికారులు, డివిజనల్ స్థాయి అధికారి భీనామీ కాంట్రాక్టర్ ను ఏర్పరచుకొని ఆ పనిని పూర్తి చేస్తున్నారు. వాస్తవంగా ఒక టవర్ నిర్మించాలంటే అయ్యే ఖర్చు, మెటీరియల్ విలువ 1లక్షా75 వేలతో పాటు కార్మికుల ఖర్చు 50000 వేలు అవుతుందని అంచనా. ఈ లెక్కన 42 టవర్లకు కలిపి 94లక్షల 50వేల రూపాయలతో పని పూర్తి అవుతుందని కొందరు ఇలాంటి పనులు చేసేకొందరు కాంట్రాక్టర్లు చెబుతున్నారు. కానీ వర్క్ ఆర్డర్ కోసం ఎటువంటి ప్రకటన చేయకుండా అధికారులే కాంట్రాక్టర్ల అవతారం ఎత్తడం వల్ల ఈ పనుల్లో 1కోటి 36లక్షాల యాభై వేలు మిగులుతుంది. ఇందులో నియోజకవర్గంలోని పదవి గల వ్యక్తి వాటా 8శాతం అంటే 16లక్షలు కాగా, మొదట 10 ముట్టాజెప్పడం జరిగిందని ప్రచారం జరుగుతోందని మిగిలిన 6 లక్షల పని పూర్తి అయిన తర్వాత ఇవ్వనున్నారని తెలుస్తుంది. ఇందులో డిఇ శ్రీనివాసులరెడ్డికి 35 లక్షలు, ఎడి నరసింహారెడ్డికి 20 లక్షలు దక్కేలా అగ్రిమెంట్ ప్రకారం ఒప్పందం కుదిరింది. ఈ పనుల్లో కాంట్రాక్టర్ అవతారం ఎత్తిన అధికారులకు, అనధికారులకు దాదాపు 85 లక్షలు మిగులుతుందని అంచనా. అధికారులు సృష్టించిన డమ్మీ కాంట్రాక్టర్ అమర్నాథ్ రెడ్డికి కేవలం లేబర్ ఖర్చులు మాత్రమే ఇవ్వడం గమనార్హం. మిగిలిన పనులన్నీ డిఈ, ఏడిలు చేయిస్తున్నట్లు సమాచారం. పనులను పర్యవేక్షించే అధికారులే కాంట్రాక్టర్లు కావడంతో పనుల్లో వారు అడిందే ఆట పాడింది పాటగా తమ ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారన్నా రు. ఈ లైన్ మొత్తం ఎర్రగుంట్ల చిలంకూరు,ముద్దనూరు మీదుగా కొండాపురం చేరుతుంది. ఇక్కడే వారు నియమ నిబంధనలను తుంగలో తొక్కేశారన్నారు. ఇందులో కొన్ని టవర్లను నాశీరకంగా నిర్మించారు. ఇందులో కూడా బ్లాస్టింగ్‌కు రెవెన్యూ, పోలీస్ వారి అనుమతి లేకుండా బ్లాస్టింగ్ చేశారు.

ప్రస్తుతం వలసపల్లె గ్రామ పరిసర ప్రాంతా ల్లో ఈ పనులు చేస్తున్నారు. ఈ పనుల గురించి స్థానిక గ్రామ ప్రజాప్రతినిధి సర్పంచుకు గానీ ఇక్కడ అధికారులకు కూడా విషయం తెలుపకుండా పనులు చేస్తుండడం చూస్తే వీరి పనుల లోగుట్టు ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. కానీ పనులు ఇలా ఇష్టారాజ్యంగా జరుగుతున్నా స్థానిక జువారి సిమెంట్ పరిశ్రమ వారు పర్యవేక్షణ చేస్తున్నారో లేదో తెలియాల్సింది ఉంది. విద్యుత్ శాఖ డీఈ, ఏడీలను విచారించి చర్యలు తీసుకొవాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది. మరి అక్రమాన్ని మీ ముందుకు తెస్తున్నాము. మరి మీరు విచారించి చర్యలు తీసుకుంటారా లేక వత్తాసు పలుకుతారో ఇక మీ ఇష్టం అంటూ లేఖను ముగించారు.

సీఎం జగన్ తక్షణమే రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి జియావుద్దీన్ ఆధ్వర్యం లో కడపలో టీడీపీ, తెలుగుయువత నాయకులతో కలిసి ఆంధ్రప్రదేశ్లో మత్తు పదార్థాలు, గంజాయి, డ్రగ్స్‌ని నిర్మూలించాలని డిమాండ్ చేస్తూ మూడున్నరేళ్ల కాలంలో రాష్ట్రాన్ని డ్రగ్ ఆంధ్రప్రదేశ్ గా గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చి యువతను మత్తులో చిత్తు చేస్తూ అంధకారంలోకి నెట్టి యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న ఎటువంటి నష్ట నివారణ చర్యలు చేపట్టని వైకాపా ప్రభుత్వ మరియు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరును ఎండగడుతూ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఐటీడీపి కడప పార్లమెంటు ప్రధాన కార్యదర్శి నరసింహ, రాష్ట్ర టీడీపీ బెస్త సాధికారిక కమిటీ కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్, 44 డివిజన్ టిడిపి నాయకులు ఖాజాపీర్, ఎస్సీ సెల్ పార్లమెంట్ కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, 5వ డివిజన్ టిడిపి నాయకులు బండి జయశేఖర్, నగర ఉపాధ్యక్షుడు మహమ్మద్, మైనార్టీ నాయకుడు నాయబ్, ఎన్నారై టీడీపీ నాయకులు వెంకటేష్, తెలుగు యువత నాయకులు సప్తగిరి, ఇమ్రాన్, మమ్మద్, అఫ్జల్, శీను, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీపీపీలోఓ 24వరోజు నిరసనలు
నేడు వంటావార్పు- ఉద్యమం తీవ్రతరం : జేఏసీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడికి సమీపంలోని రాయల సీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) కాంట్రాక్టు కార్మికులు తమను రెగ్యులర్ చేయాలన్న డిమాండ్ తో కొనసాగిస్తున్న నిరసన కార్యక్రమాలు బుధవారం నాటికి 24వ రోజు చేరుకున్నాయి. ఆర్టీపీపీ ప్రాంతీయ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం కూడా కార్మికులు మౌనదీక్ష చేపట్టారు. గురువారం నుండి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయడంలో భాగంగా రోడ్డుపైనే వంటా వార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ముఖ్య మంత్రి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీని అమలు చేయకపోగా ఒక్క రూపాయి కూడా వేతనాన్ని పెంచలేదని ఆవేదనవ్యక్తం చేశారు. 23500 కుటుం బాలలో ముఖ్యమంత్రి జగన్ వెలుగులు నింపుతారని ఇప్పటికీ విశ్వసిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఉద్యమం తీవ్రతరం కాకముందే జెన్‌కో యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఘనంగా సిఎస్ జాఫర్ సాదిక్ సన్మానం

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక మండల విద్య శాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి సిఎస్ జాఫర్ సాదిక్ వైఎస్ ఆర్ జిల్లా విద్యార్థి శాఖ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సి.ఎస్ జాఫర్‌సాదిక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భం కమలాపురం మండలం ఉపాధ్యాయుల తరపున మండల విద్య శాఖ అధికారి సిఎస్ జాఫర్‌సాదిక్‌ని శాలవాలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రములో ఆసిఫ్ బాషా, నిజాముద్దీన్, శ్రీనివాసుల రెడ్డి, జాకీర్ హుస్సేన్, రామసుబ్బారెడ్డి, సుబ్బరాజు, ఎల్లయ్య, జూన్ ప్రసాద్, అయూబ్, హకీమ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చిలమకూరులో ఆజాద్‌కీ అమృతోత్సవం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చిలమకూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో ఆజాద్ కీ అమృతోత్సవం ఆరోగ్యమేళా కార్యక్రమం జరిగింది. ఇందులో పాల్గొన్న డాక్టర్ సాయిచరిత, హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి వ్యాధుల పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించారు. రక్తపరీక్షలు, కుష్ఠ నిర్ధారణ పరీక్షలపై వారు వివరించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ద్వారానే చాలామటుకు వ్యాధు లు దరిచేరకుండా ఉంటాయని వారు ఉద్ఘాటించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని తగు జాగ్రత్తలతో జీవనాన్ని కొనసాగించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ, ఎంపీహెచ్ఎస్, ఎంఎల్‌హెచ్‌పీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించండి: ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని పంచాయతీలలోని గ్రామాలలో అభివృద్ధి ప్రణాళికపై సర్పంచ్‌ల తో, ఎంపీటీసీలతో ఎంపీపీ వీరనారా యణ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అందరు సహకరించాలని అన్నారు. సచివాలయం ఇంజనీర్లు, అసిస్టెం ట్లు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. బుధవారం ఆఫీస్ సూపరిండెంట్ రామాంజ నేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీలు అభివృద్ధి కోసం గ్రామ సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకువచ్చారన్నారు. అన్ని శాఖల అధికారులు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. మౌళిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జగనన్నా కాలనీలలో ఇళ్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. గ్రామ స్వరాజ్యమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ఇంజనీర్లు, హౌసింగ్ వర్క్ఇన్స్‌పెక్టర్ పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం: చైర్మన్ డాక్టర్ వరప్రసాద్

విశాలాంధ్ర-పులివెందుల: బాధితులకు తాము అండగా ఉంటామని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అన్నారు. మునిసి పాలిటీ పరిధిలోని స్థానిక నగరిగుట్ట లో షార్ట్ సర్క్యూట్ కారణంగా రమణ అనే వ్యక్తి కి చెందిన బోధ కొట్టం పూర్తిగా కాలిపోయి ఆస్తి నష్టం వాటిల్లింది, ఈ విషయం తెలుసుకున్న మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్ గారు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితులకు అండగా ఉంటామని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామన్నారు. ఆ మేరకు బాధితులకు ఆయన హామీ ఇచ్చారు, వారికి తక్షణ సహాయంగా చైర్మెన్ వరప్రసాద్, ఇరికిరెడ్డి వీరారెడ్డిలు కలిసి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పద్మనాభ రెడ్డి , వైఎస్సార్ ట్రస్ట్ చైర్మెన్ వీరారెడ్డి ,కౌన్సిలర్లు పార్థపల్లి కిషోర్, డానియల్, కో ఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పేదలపై ప్రభుత్వం కపట ప్రేమ

అణువు గాని చోట ఇళ్ల స్థలాలు- నీటి మునిగిన జగనన్న కాలనీ- పరిశీలించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర - చెన్నూరు : పేద ప్రజలపై ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందని నవరత్నాల పేరుతో ప్రజలను నయవంచన చేస్తున్నారని పేదలకు పనికిరానిచోట ఇళ్ల స్థలాలు ఇవ్వటం ఏంటని తెలుగుదేశం పార్టీ నేతలు మండిపడ్డారు. రాష్ట్రానికి ఇదేం కర్మ అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కనపర్తి గ్రామ పొలంలో పేదలకు ఇచ్చిన జగనన్న కాలనీని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కొద్దిపాటి వర్షానికి జగనన్న కాలనీ నిండా నీళ్లు ఉన్నాయని పునాదులపై అడుగు ఎత్తున నీళ్లు నిలిచి ఉన్నాయన్నారు. మన మండలంలో అధిక మోతాదులో వర్షం కురవలేదని ఇంకా అధిక వర్షం కురిస్తే కాలనీ పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. విద్యుత్ స్తంభాలు వేసి నెల కాకమునుపే స్తంభాలు నేలను చూస్తున్నాయని (వంగిపోయి) అన్నారు. బ్రిటిష్ కాలంలో వజ్రాల కోసం ఎక్కువ లోతుకు తవ్వి వదిలేసిన ప్రాంతం అప్పటినుండి ఆ ప్రాంతాన్ని గణిగుంతలని పేరు వచ్చిందని, అది పిటిపి ల్యాండ్ అని అధికారులకు తెలుసు, అయినా నాయకుల బలవంతంతో అక్కడ ఇళ్ల స్థలాలు ఇవ్వడం దారుణమని వారు పేర్కొన్నారు. మండల రెవెన్యూ పరిధిలో రుద్రభారతి పేటలో వేరే మండలాల వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి మన మండలంలోని వారికి మాత్రం పనికిరాని చోట ఇళ్లస్థలాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఇకనైనా అధికా రులు గుర్తించి ఉన్నతాధికారులకు ప్రజాప్రతినిధులకు తెలిపి వేరేచోట పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంది రెడ్డి శివారెడ్డి, రైతు సంఘం నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, ఆవుల పవన్ కుమార్ రెడ్డి, షబ్బీర్ హుస్సేన్, లేవాకు శివారెడ్డి, కల్లూరి ఓబుల్ రెడ్డి, రామ్మూర్తి రెడ్డి, బాలకృష్ణారెడ్డి, గౌస్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఎరువుల తయారీదారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లాలో నకిలీ ఎరువుల మరి యు పురుగు మందుల మాఫి యా ఆగడాలు ఎక్కువయ్యాయని వాటిని వాడి రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుం టున్నారని అక్రమ ఎరువుల తయారీదారులపై తక్షణం చర్యలు తీసుకొని శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా గౌరవా ధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి అన్నారు. బుధవారము స్థానిక హెూచిమిన్ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో నకిలీ ఎరువులు, నకిలీ పురుగుమందులు మార్కెట్లో అమ్ముతూ రైతుల నోట్లో దుమ్ము కొడుతూ అక్రమార్కులు తమ జేబులు నింపుకుంటున్నారని నాసిరకం ఎరువుల అమ్ము తున్న దుకాణాలపై వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ కొరబడిం దని వారు మామూళ్ల మత్తులో జోగుతున్నారని విమర్శించారు. జిల్లాలో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి లైసెన్సులు లేకుండా పురుగు మందులు మరియు ఎరువులు అమ్మకం జరుగుతున్నాయని అలాంటి వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రధానంగా బుడ్డ సెనగ పత్తి మినుము పెసర వరి మొదలగు పంటలన్నీ కూడా పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. రైతులను ఆదుకోకపోతే త్వరలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు కొమ్మది ఈశ్వరయ్య, కడప రూరల్ రైతు సంఘం నాయకులు జయన్న, భద్రయ్య, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్లు ఉన్నత లక్ష్యాలు కలిగి ఉండాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎన్.సి.సి క్యాడె ట్లు ఉన్నత లక్ష్యా లను నిర్దేశిం చుకొని, క్షణిక ఆవేశాలకు లోను కాకుండా వాటిని అందిపుచ్చుకోవడానికి కృషి చేయాలని ఎన్.సి.సి 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధి కారి లెఫ్టినెంట్ కల్నల్ విభోర్ గుప్తా అన్నారు. కడప నగరంలోని తెలుగుగంగ కాలనీలో నిర్వహించబడుతున్న 11వ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంపు నందు మూడోరోజు విద్యార్థుల మానసిక వికాసంపై వ్యక్తుల మానసిక సమస్యల సలహాదారు సునీతచే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ తాప, లెఫ్టినెంట్ డా. నీలయ్య, మహేష్, వెంకటరమణ, అశోక్ కుమార్, రాజశేఖ ర్, ఇమామ్ ఖాసిం, సూపరింటెండెంట్లు సరస్వతి, డేవిడ్, ఉమ, ప్రియా, రాజగోపాల్ రెడ్డి, శివ ప్రసాద్, పరేడ్ శిక్షకులు సుబేదార్ మేజర్ సుఖేందర్ సింగ్, ఈశ్వర్ రెడ్డి, ఎస్.ఎస్ రావు, జగదీశ్వర్ మరియు క్యాడెట్లు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-లింగాల: స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో లిం గాల మండల గ్రామ పంచా యతీల అభివృద్ధిపై బుధవారం పార్నపల్లె, మురారి చింతల, గుణకనపల్లె, కోమన్నూతల, తాతిరెడ్డిపల్లి, కామసము ద్రం, దొండ్ల వాగు, ఇప్పట్ల, అంబకపల్లె గ్రామ పంచాయతీలకు సంబంధించి శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి సురేష్ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ఏ విధంగా రూపొం దించుకోవాలి, పంచాయ తీలను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవా లి తదితర అంశాలపై అవగాహన కల్పించా రు. గురువారం మిగిలిన పంచాయతీలకు శిక్షణా కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ సురేంద్రనాథ్ వెల్లడించారు.

నూతన వధూవరులకు ఆశీస్సులు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలోని ఎమ్ఏహెచ్ కల్యాణ మండ పంలో బుధవా రం జరిగిన ఓ వివాహ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ మీడియా ఇన్‌చార్జి డాక్టర్ ఎన్ తులసిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వేంపల్లెకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ధర్మారెడ్డి కుమారుడు శ్రావణ్ కుమార్‌రెడ్డికి ప్రొద్దుటూరుకు చెందిన భార్గవితో వివాహమైంది. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడు తూ మానవ జీవితంలో భార్యాభర్తల బంధం అతి ముఖ్యమైం దన్నారు. ఈ బంధానికి చట్ట బద్దత, సామాజిక భద్రత కల్పిస్తుంద న్నారు. వధూవరులను ఆశీర్వదించిన వారిలో కాంగ్రెస్ నాయకు లు అమర్‌నాథరెడ్డి, ఉత్తన్న, శివయ్య, వెంకటేసు ఉన్నారు.

బిజెపి ఒంటిమిట్ట మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : భారతీయ జనతా పార్టీ ఒంటిమిట్ట మండల ముఖ్య నాయకుల సమావేశం బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా మండల కార్యదర్శిగా కత్తి నరసింహు లను మండల ఉపాధ్యక్షులుగా డేరంగుల రామయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోత రమేష్ నాయుడు పొలిటికల్ ఫీడ్బ్యాక్ కమిటీ మెంబర్ సాయి లోకేష్ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పేరూరు కొండయ్య రామయ్య మాజీ మండలాధ్యక్షుడు గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

మూడునాళ్ళముచ్చటగా హైవే వీధి దీపాలు

విశాలాంధ్ర- రామాపురం : మున్నాల ముచ్చటగ-హైవే వీధిదీపాలు వెలగకపోవడం వల్ల ప్రమాదాలు గురవుతున్నయని వాహనా దారులు వాహనదారులు ప్రయాణికులు అంటున్నారు. కర్నూల్- చిత్తూర్40వ జాతీయ రహదారిలోనే రామాపురం మండలంలోని రామాపురం, గువ్వలచెరువు, మేదరపల్లి, బీసీ కాలనీ, చిట్లూరు, పాలన్న గారి పల్లి, బండపల్లి, గ్రామాలలోనే హైవేఅధికారులు వీధిదీపాలను ఏర్పాటు చేశారు. అయితే ఈ వీధి దీపాలు మూడునాళ్ల ముచ్చటగా మారింది. వీధి దీపాలు లేనందున వాహనా దారులు ప్రజలు రోడ్డు దాటుకోవాలంటే ప్రయాణికులు కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నాయని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రయాణికులు దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేయాలన్న. పట్టణాల నుంచి పల్లెలకు వెళ్లాలన్న. వీధి దీపాలు లేకపోవడంతో తమ గ్రామాన్ని గుర్తు పట్టుకోలేక పోతున్నమని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని హైవే వీధి దీపాలు వెలిగేటట్టు చూడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

మిట్స్ విద్యార్థులు ఎన్‌సిసిలో ప్రతిభ

విశాలాంధ్ర-మదనపల్లి: ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి మిట్స్ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (యన్.సి.సి) క్యాడెట్స్ ప్రతిభ కనపరిచినారు. ఇటీవల జరిగిన "సి" సర్టిఫికెట్ పరీక్షల నందు ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. కళాశాల నుండి 33 మంది క్యాడెట్స్ పరీక్షా రాయగా 100 శాతం ఉతీర్ణులు అయినట్లు ఇందులో 15 మంది ఏ గ్రేడ్ తో మరియు 18 బి గ్రేడ్ తో "సి" సర్టిఫికెట్ లలో ఉతీర్ణులు అయినట్లు ఆయన అన్నారు. వీరికి చిత్తూర్ 35 ఆంధ్ర బెటాలియన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ లెఫ్ట్ నెంట్ కల్నల్ రంగనాథన్ సర్టిఫికెట్స్ ను క్యాడెట్స్ అందజేశారు. ప్రతిభ కనపరిచిన క్యాడెట్స్ ను కళాశాల కరెస్పాండెట్ డాక్టర్ యెన్. విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, యన్.సి.సి లెఫ్ట్ నెంట్ డాక్టర్ యన్.నవీన్ కుమార్, 35 ఆంధ్ర బెటాలియన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ లెఫ్ట్ నెంట్ కల్నల్ రంగనాథన్, సుబేదర్ మేజర్ బఫ్నెట్ మరియు తదితరులు అభినందనలు తెలియజేసారు.

హెూంగార్డ్‌ల సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి హెూంగార్డ్ యూనిట్ను తనిఖీ చేసినారు, ఇందులో మదనపల్లి యూనిట్ హెూంగార్డులు హాజరయ్యి పెరేడ్ నిర్వహించినారు. తరువాత హెూంగార్డ్ కమాండ్ దర్బార్ నిర్వహించారు. ఇందులో భాగంగా హెూంగార్డు ఉద్దేశించి మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క హెూంగార్డ్ తమకు నిర్దేశించినటువంటి యూనిఫామ్‌ను ధరించాలి అని, నెలకు రెండు రోజులు తప్పనిసరిగా పరేడ్‌కు హాజరుకావాలని, పెరేడ్‌కు మరియు డ్యూటీలకు గైర్హాజరు అయిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడుతుందని చెప్పినారు. మదనపల్లికి చెందిన కరాటే మాస్టర్ ఇస్మాయిల్ గారిని హెూంగార్డు అందరికీ ఉచితముగా కరాటే శిక్షణ ఇవ్వవలసిందిగా కోరగా అందుకు ఆయన అంగీకరించారు. మరియు హెూంగార్డులు ఇంటి స్థలం కొరకు పై అధికారులతో మాట్లాడి ఒప్పించి వారికి ఇంటి స్థలం మంజూరు అయ్యేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన హెూంగార్డులకు శాలువాతో సత్కరించారు. ఈ హెూంగార్డ్ దర్బార్ మరియు పరేడ్‌కు హెూంగార్డ్ ఇన్చార్జ్ రెడ్డి నాయక్ మరియు మదనపల్లి యూనిట్ హెూంగార్డులు అందరూ పాల్గొన్నారు.

ముస్లింల హక్కుల్ని హరిస్తున్న కేంద్రం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ముస్లిం.మైనారిటీ విద్యార్థినీ విద్యార్థులు మౌలానా స్కాలర్ షిప్ లను రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముస్లిం మైనారిటీఉపాధ్యక్షులు మహబూబ్ బాషా కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ముస్లిం మైనార్టీల పై కపట ప్రేమ చూపిస్తుందని, మౌలానా ఆజాద్ పేరుతోగత ప్రభుత్వం పెట్టిన స్కాలర్ షిప్ ప్రతి ఏటా విద్యార్థులు తీసుకోనున్న స్కాలర్ షిప్ బీజేపీ రద్దు చేయడం రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంపై నిరసనలు వెల్లువెత్తాయన్నారు. స్కాలర్ షిప్ రద్దు చేయడందేశంలో మైనార్టీలకు అనగ దొక్కడం,రాజ్యాంగ విలువల్ని కించ పర్చడమేనన్నారు.

నారా లోకేష్ ను కలిసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తలు మూల స్తంభాలని చిత్త శుద్ధితో, ఐకమత్యంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తనను కోరినట్లు రాజంపేట నియోజక వర్గ నాయకులు,రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యద్దల విజయ సాగర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నాయుడు స్వగృహంలో లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ తనకు పలు సూచనలు చేసినట్లు సాగర్ తెలిపారు. జిల్లా కేంద్రం విషయంలో డివిజన్ కేంద్రమైన రాజంపేట కు ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.

రాజధాని లేని రాష్ట్రంగా చెప్పుకోవడం సిగ్గుచేటు

రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి

విశాలాంధ్ర-కె వి పల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు, రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా చెప్పుకోవడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ కార్య నిర్వాహక కార్యదర్శి కుప్పం రవి చంద్రారెడ్డి అన్నారు. ఆయన కెవి పల్లి మండలం లోని చెరువు కింద పల్లి, గంగు వారిపల్లి, పూజారి వాండ్ల పల్లిలో "ఇదేం ఖర్మ" రాష్ట్రానికి పేరుతో ఇంటింటా ప్రజా ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ,కరపత్రాలతో కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రముఖులు కె యర్రంరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, అరీఫుల్లా, నాగయ్య,జాఫర్, అహ్మద్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మాండోస్ తుఫాన్‌తో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి:టిడిపి

విశాలాంధ్ర-మదనపల్లి: రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పంటలు చేతికందే సమయంలో గత మూడు సంవత్సరాలుగా డిసెంబర్ నెలలో వరుస తుఫానులతో రైతాంగం దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా వరి కోతల సమయంలో తుఫాన్ రావడం మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టుగా రైతుల పరిస్థితి తయారయిందన్నారు. ఇప్పటికే గిట్టుబాటు ధర లేక రైతులు విలవిలాడుతున్నారని దానికి తోడు తుఫాన్ తో వరి ఉద్యాన పంటలైన టమాటో చిరుధాన్యాలైన ధనియాలు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని వరి కల్లాల్లోనే మొలకెత్తుతున్నదన్నారు. కావున వెంటనే స్పందించి రైతులకి నష్టపరిహారంగా టమాటాకు ఎకరాకు 30 వేల రూపాయలు వారికి 30 వేల రూపాయలు చెల్లించి రైతులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పుట్టిన ప్రతి బిడ్డకు టీకా తప్పనిసరిగా వేయించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : పుట్టిన ప్రతి బిడ్డకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని అన్నమయ్య జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి ఉషశ్రీ పేర్కొన్నారు. బుధవారం దేవళంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో టీకాలు ఎంతమంది పిల్లలకు వేశారు. ఐఎల్ఆర్ రికార్డులు పిల్లలకు టీకాలు రికార్డును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు తట్టు ప్రబలకుండా వెంటనే ఆరు నెలలు నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తట్టు సూదులు తప్పనిసరిగా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రియాజ్ బేగ్ డాక్టర్ రఫీ ఉల్లా ఖాన్, ఎం పి హెచ్ ఈవో దేవదానం, సిహెచ్ఓ ,నారాయణ సూపర్వైజర్లు ,మనీ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

క్రీడలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: క్రీడలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో క్రీడా సంబరాలలో భాగంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో గెలుపొంది జోనల్ స్థాయికి ఎంపికైన 28 మంది క్రీడాకారులుకు యూసుఫ్ సహకారంతో క్రీడా డ్రస్సులు, బాల్స్‌ను శ్రీకాంత్ రెడ్డి చేతులమీదుగా అందచేశారు. ఈ సంధర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గ విద్యార్థులు,యువకులు అన్ని రకాల క్రీడలులో మంచి ప్రావీణ్యం సంపాదించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడాకారుల ప్రోత్సాహకానికి తాను అన్ని రకాలుగా,అన్ని వేళలా ముందుంటానన్నారు. జోనల్ స్థాయి లో వాలీబాల్ పోటీలకు వెల్లుచున్న రాయచోటి ప్రాంత మహిళలు, పురుషులు జట్టు క్రీడాకారులుకు సహకరిస్తున్న స్పాన్సర్ యూసుఫ్ ను ఆయన అభినందించి, ఈ క్రీడాకారుల ప్రోత్సాహకానికి శ్రీకాంత్ రెడ్డి తనవంతు సహకారం అందించారు. నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు తాను సహకరిస్తామని, ఇందుకు జనవరి మొదటి వారంలోగా ఏర్పాట్లు పూర్తిచేయాలని శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, పిఆర్‌టి యు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరాజు, వైఎస్ఆర్ సిపి మదన పల్లె నియోజక వర్గ పరిశీలకులు హబీబుల్లా ఖాన్, ఫయాజ్ అహమ్మద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు జాకీర్ హుసేన్, నవరంగ్ నిస్సార్, నాయకులు ఎస్ పి ఎస్ రిజ్వాన్,గౌస్ ఖాన్, రియాజ్, గౌస్ ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జానం రవీంద్ర యాదవ్, అన్నా సలీం, జయన్న నాయక్, భాస్కర్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, జబీఉల్లా, హజరత్ ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఎకరాల ప్రభుత్వ భూమి 'హాంఫట్'

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలో ఇటీవల చోటు చేసుకున్న భూ కబ్జాలపై జిల్లా కలెక్టరు కొరడా ఝులిపించినా ఆక్రమణదారులలో ఎటువంటి భయాందోళనలు చోటు చేసుకోకపోవడం ఆశ్చర్యకరం. మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయితీ నారాయణరాజుపేట గ్రామంలోని సర్వేనెంబరు 39/2 నందు వున్న రెండు ఎకరాల భూమిని తమ భూమిలో కలుపుకొని ఆక్రమణదారులు దర్జాగా అనుభవించు కుంటున్నా రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరించడం భాదాకరం. చాలా కాలం కిందట ఈ కబ్జా విషయం వార్తా పత్రికలలో వెలువడినా మండల అధికారులు గాని, జిల్లా అధికారులు గాని ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. ఆక్రమణదారులకు నోటీసులు యిచ్చి ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకొని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తామన్న తాహసీల్దారు ఇప్పటివరకు ఎటువంటి నోటీసులు, చర్యలు తీసుకోకపోవడంతో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయిపోయినట్లేనని, దీనికి అధికారులు సైతం వత్తాసు పలుకుతూ అమ్ముడుపోయారంటూ స్థానిక ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆరు నెలల నుండి ఇప్పటివరకు తాహసీల్దారు నోటీసులు ఇస్తామనే చెబుతూ మాట దాటివేస్తుండడంతో సదరు భూమికి అధికారులు సహకారులవుతున్నారని ప్రజలు బాహటంగా చర్చించుకుంటున్నారు. నందలూరు ప్రధాన రహదారిలో మూడున్నర ఎకరాలకు పైగా ఆక్రమణకు పాల్పడిన వారిపై జిల్లా కలెక్టరు క్రిమినల్ కేసులు, సంబంధిత వీఆర్‌వోని సస్పెండ్ చేయడం వంటి చర్యలు తీసుకున్నా ఉన్నతాధి కారులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదవాడికి ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వ భూమి లేదంటున్న అధికారులు అన్యాక్రాంతం అవుతున్న భూములు ఏవిధంగా వచ్చాయని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండలంలో అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను స్వాధీనపరుచుకొని లబ్దిదారులైన నిరుపేదలకు ఇంటి స్థలాలను కేటాయించాలని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని ఇటువంటివి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మానసిక వికలాంగులలో ఆత్మస్థైర్యం నింపడమే ప్రభుత్వ లక్ష్యం:కొరముట్ల

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మానసిక వికలాంగులలో ఆత్మస్థైర్యం నింపడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా బుధవారం ఉదయం తిరుపతి జిల్లా రేణిగుంట మండలం అంజనేయపురం సమీపంలో ఉన్న మానసిక వికలాంగుల ప్రత్యేక (రాష్ట్రీయ సేవా సమితి) పాఠశాలలో వైసిపి నాయకురాలు ఇసుకపాటి లక్ష్మీనారాయణమ్మ అద్వర్యంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు వికలాంగుల పిల్లలకు స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సేవా తత్పరత కలిగి ఉండాలన్నారు. విపరీతమైన చలిలో వికలాంగు పిల్లలు ఇబ్బంది పడకూడదని ప్రధాన ఉద్దేశంతో 100 మందికి విలువైన స్వెటర్లు వైసిపి నాయకురాలు ఇసుకపాటి లక్ష్మీనారాయణమ్మ కొని ఎమ్మెల్యే ద్వారా వికలాంగులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పందేటి జనార్దన్ రాజు , మల్లికార్జున, తొండం రాజేంద్ర, రమణ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలకు తావుండదు

- జెసి. తమీమ్ అన్సారీయా,ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: భూ యజమానికి తెలియకుండా రికార్డులలో ఎలాంటి మార్పులకు వీలుపడదని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సంబేపల్లి సచివాలయం నందు శాశ్వత భూహక్కు భూ రక్ష పత్రాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా లో ఇప్పటివరకు సమగ్రభూసర్వే 84 గ్రామాలలో పూర్తయింది అన్నారు. రౌతుకుంట గ్రామాలలో 811 శాశ్వత భూ హక్కు భూ రక్ష పత్రాలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. భూమిపైన సాగులో, రికార్డులలో ఓ రైతు ఉంటాడని ఆన్‌లైన్‌లో మాత్రం వేరొకరి పేరు ఉంటుం దని ఇలాంటి వాటిని అరికట్టడానికే శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రంగ స్వామి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ ,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి ,మాజీ జెడ్‌పిటిసి గొర్ల ఉపేంద్రారెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, తహసిల్దార్ మహేశ్వరి బాయ్, ఎంపీడీవో నరసింహులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ జాతర వేలం పాటలు పూర్తి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: అనంతపురం గ్రామంలో వెలిసిన గంగమ్మ తల్లి 2023 ఫిబ్రవరి20 నుంచి 22 వరకు జరుగు గంగమ్మ జాతరకు సంబంధించిన తలనీలాలు కొబ్బరికాయలు టోల్గేట్ ఆదాయం 32 లక్షల 46 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సామల నర్సింహారెడ్డి ఈవో రవీంద్ర తెలిపారు. బుధవారం గంగమ్మ జాతర ఆలయంలో వేలంపాట నిర్వహించారు. మొత్తం 32,46000 ఆదాయం వచ్చింది ఈ ఏడాది 7,92000 లక్షల రూపాయలు ఆదాయం ఎక్కువ వచ్చిందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా కొబ్బరికాయలు జాతర ప్రాంగణంలో వేలంపాట దక్కించుకున్న వారి తప్ప మిగిలిన వారు విక్రయించరాదని అలా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. గంగమ్మ జాతర ఆలయ కమిటీ నిబంధన ప్రకారమే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహకులు బివి రమణారెడ్డి పర్యవేక్షకులు జనార్దన్ సర్పంచ్ సామల వెంకటనారాయణ రెడ్డి ప్రభాకర్ రెడ్డి ధర్మకర్తలు సుబ్బరాయుడు సుబ్బయ్య ఈశ్వరయ్య ఆంజనేయులు రాచరాయుడు తదితరులు పాల్గొన్నారు

భూములను కబ్జా చేస్తే సహించం:సిపిఐ

విశాలాంధ్ర-చిట్వేలి : భారత కమ్యూనిస్టు పార్టీల సిపిఐ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంలో రాజుగుంట పంచాయతీ అశోక్ నగర్ ఎస్టి కాలనీ సమస్య మీద బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో ఎస్టి కాలనీలను పరిశీలించారు. ఈ పరిశీలనలో అశోక్ నగర్ ఎస్టి గ్రామస్తులు చెప్పినటువంటి మాటలు గత 20 సంవత్సరాలప్పుడు మల్లుమడుగు నుండి డేంజర్ జోన్ కింద అప్పుడు ఉన్నటువంటి కలెక్టర్ ఆదేశాల మేరకు రాజగుంట పంచాయతీలో చేరినామని అప్పట్లో 25 కుటుంబాలు వారికి ఒక్కొక్కరికి ఇంటికి 2ఎకరా చొప్పున మా ఊరు పక్కనే ఉన్న భూమిని అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టాలో మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకా 10 కుటుంబాలు భూమి లేని వారు ఉన్నారని అప్పట్లో ఉన్న తాసిల్దార్‌కి చెప్పగా మీ గ్రామం పక్కనే సర్వేనెంబర్ 288లో ఇంకా 10 నుండి 20 ఎకరాల భూమి ఉన్నది సదరు భూమి మీఎస్టీ కాలనీ వాసులకే ఇస్తామని హామీ ఇచ్చారని అప్పుడు నుండే ఇప్పటివరకు భూమిని కాపాడుకుంటూ ఉన్నామన్నారు. ఈ మధ్యకాలంలో ఒక విలేఖరి బంధువు మా భూమిని తీసుకోవాలని ప్రయత్నిస్తున్నాడని అందువలన సిపిఐను ఆశ్రయించడం జరిగినది వారు మా ఊర్లోకి వచ్చి మాకోసం పేపర్ స్టేట్మెంటు ఇచ్చిన విలేకరి మాపైన కోపంతో భూమి అతని బంధువులకు కావాలని సిపిఐ పార్టీ మీద బురద చల్లడం అనేది మంచిది కాదన్నారు. అవసంమైతే విలేఖరి మీరు చర్చలకు వస్తే మేము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ. మల్లేశ్వరి. గంగమ్మ. ఈశ్వరమ్మ. భారతి. సంసమ్మ అశోక్ నగర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గంలో ప్రజలకు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు రాజంపేట ఆర్టీసీ మేనేజర్ రమణయ్య ను, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమీల ను ఆదేశించారు. బుధవారం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రయాణికుల పట్ల నిర్లక్ష్యం చేయరాదన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి ద్వజారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి,సిఐ ఎస్ విశ్వనాథరెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ కంట్రోలర్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-ములకలచెరువు : మద్యం కోసం వైన్ షాపునకు వెళ్లిన వ్యక్తికి కరెంటిక్ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలం లో మంగళవారం చోటుచేసుకుంది. 108 సిబ్బంది కథనం మేరకు మండలంలోని దేవులచెరువు పంచాయతీ మావిళ్లవారిపల్లెకు చెందిన సుబ్బన్న (60) మద్యం కోసం పెద్ద పాళ్యం వైన్ షాపునకు వెళ్లాడు. వైన్ షాపు ఐరన్ గేటు పట్టుకోవడంతో కరెంట్ షాక్ కొట్టింది. గేటుకు తీగల అర్త్ ద్వారా కరెంటు సరఫరా అయినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో సుబ్బన్నకు తీవ్ర గాయాలయ్యాయి. షాపు సిబ్బంది 108 సాయంతో మదనపల్లి జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి చికిత్స చేయిస్తున్నారు.

ట్రాక్టర్ సీజ్

విశాలాంధ్ర-కలకడ : రికార్డులు సక్రమంగా లేని ట్రాక్టర్ను పీలేరు మోటార్వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ కుమారి సీజ్ చేసినట్లు ఎస్ఐ సిటీ స్వామి తెలి పారు. మంగళవారం చిత్తూరు - కర్నూలు జాతీయరహదారిపై కలకడలో వాహనాల రికార్డులు తనిఖీ చేయగా పీలేరు నుంచి రాయచోటి వైపు రాయి లోడుతో వెళుతున్న ట్రాక్టర్ రికార్డులు, రాయి తరలింపు అనుమతి లేకపోవడంతో సీజ్ చేశామని వివరించారు.

రేపు తలనీలాల సేకరణ వేలం పాట

విశాలాంధ్ర-తంబళ్లపల్లె: తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండపై వెలసిన శ్రీభ్రమ రాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయానికి వచ్చే భక్తుల నుంచి తలనీ లాల సేకరణ, మల్లయ్యకొండపై టెంకాయలు, పూజా సామాగ్రి, కూల్డ్రింక్స్ అమ్మకం,దుకాణాల నిర్వహణ, వెలుగు మల్లమ్మ, గౌరమ్మగుడి, వీరన్న గుహా వద్ద పూజా సామగ్రి అమ్మకాలు, వాహనాల పార్కింగ్ టోల్ గేట్ వసూళ్ల హక్కు కల్పించేందుకు వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మల్లి రెడ్డి, ఈఓ మునిరాజ, కొండాకిట్ట ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15న గురువారం ఉదయం 11 గంటలకు మల్లయ్యకొండ కింద మద్దాభక్తుని బావివద్ద వేలం పాట జరుగుతుందన్నారు. వేలంపాటలో పాల్గొనే పాటదారులు రూ.10వేలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలని సూచించారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-సంబేపల్లె : విద్యార్థులకు దృష్టి లోపం నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. సంబేపల్లెలోని హైస్కూల్లో మంగళవారం పాఠశాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కంటి వైద్యులు డా.రెడ్డన్న పాఠశాలలో మొత్తం 508 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 27 మంది విద్యార్థులు దృష్టిలోపం ఉన్నట్లు నిర్ధారించారు. వారికి ప్రభుత్వం తరఫున త్వరలో కంటి అద్దాలు పంపిణీ చేస్తామ న్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కళ్ల కలక రాకుండా దృష్టిలోపం లేకుండా ఉండటానికి తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సింహారెడ్డి, పీహెచ్సీ సూపర్వైజర్లు సదాశి వరెడ్డి, కృష్ణవేణి, ఏఎన్ఎం రెడ్డమ్మ, ఆశావ ర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ పీఓఎల్ఆర్‌పై శిక్షణ

విశాలాంధ్ర-తంబళ్లపల్లె : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఫీల్డ్ పీఓ ఎల్ఆర్(ప్యూరిఫికేషనష్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్సు) పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. తహశీల్దార్ కళావతి, వీఆర్వోలు, వీఆర్ఎలు, గ్రామ సచివాలయ సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో భూముల విస్తీర్ణం, రైతులు, అనుభవదారులు, పట్టాదారు పాసుపుస్త కాలు, రికార్డ్స్ పరిశీలించడం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో సమగ్ర పూర్తి భూ వివరాలు, రైతు వివరాల సేకరణపై సూచనలు ఇచ్చారు. అనంతరం సమగ్ర భూ సర్వే ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆనంద్ కుమార్, మండలసర్వేయర్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

నూతన బోధనా పద్ధతులపై శిక్షణ

విశాలాంధ్ర-కలికిరి : నూతన బోధనా పద్ధతులపై ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలకు మదన పల్లి డివిజన్ స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఎంఈఓ రంగనాథ రెడ్డి ప్రారంభించారు. తొమ్మిది రోజుల పాటు జరుగనున్న ఈ శిక్షణ కార్యక్రమానికి డివిజన్ స్థాయిలో అన్ని మండలాల నుంచి ఎంపిక చేయబడిన ఉన్నత పాఠశాల, యుపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు మొత్తం 43 మంది హాజర య్యారు. రిసోర్సు పర్సన్లు రామక్రిష్ణ, అర్జున్ నాయక్లు బోధనా పద్ధతులు, తరగతి గదుల నిర్వహణ తదితరాలపై శిక్షణనిచ్చారు.

ఈద్గా ఏర్పాటుకు స్థల పరిశీలన

విశాలాంధ్ర-కలికిరి : మండల కేంద్రంలో ఈద్గా ఏర్పాటు కోసం రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి, వైఎ స్సార్సీపీ నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డితో కలిసి మంగళవారం స్థల పరిశీలన చేశారు. కలికిరి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల సమీపం కలికిరి గ్రామ పరిధిలోని సర్వే నెం.585లోని స్థలాన్ని వీరు పరిశీలించారు. మండల సర్వేయరు దేవి, వీఆర్ సర్వే నెంబరుకు సంబంధించిన వివరాలను విచారించి, రికార్డులను చూశారు. ఎంపీ పీవీ మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఈద్గా ఏర్పాటుకు తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు.

మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి

సిటీ మిషన్ మేనేజర్

విశాలాంధ్ర -రాజంపేట: మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని (మెప్మా) సిటీ మిషన్ మేనేజర్ రాజేశ్వరి అన్నారు. బుధవారం పట్టణ పేదరిక సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు నెలసరి ఋతుస్రావం మరియు వ్యక్తిగత పరిశుభ్రత పై ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తమన్నారు. నెలసరి సమయంలో కూడా ఎటువంటి ఇబ్బందులు రావడం జరగదు అన్నారు. అంతేగాకుండా మహిళలకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఓలుయల్.భాస్కర్, వాణిశ్రీ, ఆర్పీలు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: సంబేపల్లె మండలంలోని ప్రకాష్ నగర్ కాలనీ సర్పంచ్ మోహన్ ఇటీవల జరిగిన రహదారి ప్రమాదంలో గాయపడి చికిత్సపొంది ఇంటివద్ద విశ్రాంతి పొందుతున్నారు. బుధవారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సర్పంచ్ మోహన్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్తితులునడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఆరోగ్యవంతుడు కావాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ,సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి,మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, కాకులపల్లె రమణా రెడ్డి, నాయకులు జీవి సుబ్బారెడ్డి,భాస్కర్ రెడ్డి, కొండమర్ల రామచంద్రయ్య నాయుడు, రెడ్డిరామయ్య,డీలర్ ఆదినారాయణ, చిన్నప్ప, వెంకట స్వామి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు

ముఖ్యమంత్రికి ఏపియంఎస్, ఎస్టీయు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పీలేరు: మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డు హెల్త్ కార్డులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలను ఏపియంఎస్, ఎస్ టీయు తెలిపింది. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సి. బాలాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఐ మోహన్ మురళిఎన్నో సంవత్సరాలుగా ఏదో చూస్తున్న హెల్త్ కార్డుల సౌకర్యాన్ని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు కూడా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది నిన్న సాయంకాలం నుండి మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న అందరూ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేసినట్లు మెసేజ్లు వస్తున్నాయి గత పది సంవత్సరాలుగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఈహెచ్ఎస్ సౌకర్యం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు కూడా కల్పించినందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి , విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ కమిషనర్, మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఏపీఎంఎస్ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు పి మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు టీవీ మార్కండేయ ,జి హనుమంతరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి మహేశ్వర్ రెడ్డి, ఇ . రమేష్ బాబు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మునిరత్నం లు కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు ఈ హెచ్ ఎస్ సౌకర్యం కల్పించాలని ఎన్నోసార్లు ప్రభుత్వానికి కోరిన పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్. సాయి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి తిమ్మన్న ఏపీఎంఎస్ఎస్టి తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. దీంతో ఎంతోకాలంగా ఆరోగ్య సమస్యలపై ఎంతో ఖర్చును సొంతంగా భరిస్తున్న ఉపాధ్యాయులకు ఈ హెచ్ ఎస్ మంజూరు తో కొంత ఉపశమనం లభించినట్లు అయిందని వారు తెలిపారు.

18న అన్నమయ్య జిల్లా శాప్ యోగాసన లీగ్ పోటీలు

విశాలాంధ్ర-పీలేరు: ఈనెల 18న అన్నమయ్య జిల్లా యోగాసన లీగ్ పోటీలు షీ దివ్య యోగ విద్యాలయ డైరీ సెంటర్ పీలేరులో నిర్వహించబడతాయని షీ సంస్థ అధ్యక్షురాలు యోగ మాస్టర్ అన్నమయ్య జిల్లా యోగా కోచ్ డా.పి.వి.యెస్.లక్ష్మి, షీ న్యాయ సలహాదారులు డా.రాయల సుధాకర రాయలు, చీఫ్ కోచ్ షఫీ తెలియజేశారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులు,యోగ సాధకులు జగనన్న స్పోర్ట్స్ క్లబ్స్ అప్ ని డౌన్లోడ్ చేసుకొని అందులో రిజిస్టర్ అవ్వాలని ఇలా రిజిస్టర్ చేసుకున్న వారినిమాత్రమే పోటీలలో అనుమతిస్తామని తెలియజేశారు. 8-12, 12-14, 14-17, 17-21వయసు గల బాల బాలికలకు ఈ పోటీలు నిర్వహిస్తారు. శాప్ యోగ పోటీలలో పాల్గొనేవారు 100 రూపాయల ప్రవేశ రుసుం చెల్లిం చాలన్నారు. మరిన్ని వివరాలకు అన్నమయ్య జిల్లా యోగ కోచ్ డాక్టర్. పి.వి.ఎస్.లక్ష్మి 9948244442,చీఫ్ కోచ్ షఫీ 9494869786,యోగ మాస్టర్ భాస్కర్8639998654లను సంప్రదించాలని తెలిపారు.

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలం లోని సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెం ట్లు, కార్యదర్శులుకు గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. పై శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీడీవో మురళీమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీలు దేశ అభివృద్ధికి పునాదులని, గ్రామాభివృద్దే-దేశ అభివృద్ధి అని ప్రతి ఒక్కరు గ్రామ పంచాయితీ ఆభివృద్ధికి పాటుపడాలని పిలుపు నిచ్చారు. ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం సుస్థిర అభివృద్ధి సాధిం చడానికి, గ్రామ పంచాయతీల మౌళిక వసతులు పెంపొందించడానికి, సమాజంలో అంతరాలు తగ్గించడానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ఎలా తయారు చేయాలో శిక్షణలో తెలియ జేశారు.ఆరోగ్య, విద్య, ఐసిడిఎస్, వెలుగు, ఉపాధి హామీ, పంచాయతీరాజ్ తదితర శాఖల నుండి అధికారులు పాల్గొని తమ శాఖల ద్వారా గ్రామ పంచాయితీ అభివృద్ధికి ఎలా పనిచేయాలో వివరించారు.ఈకార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా అగ్రహారం పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్, గూడరేవుపల్లి పంచాయతీ కార్యదర్శి మైసర్, బోడుమల్లు వారి పల్లి డిజిటల్ అసిస్టెంట్ వినోద్, ఈ.ఓ.ఆర్.డి జయమ్మ పాల్గొని శిక్షణ ఇచ్చారు. ఇంకా పై కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ షఫీ అలియాస్ షామియానా షఫీ, మండల కో ఆప్షన్ సభ్యులు రెడ్డిభాష,వెలుగు ఏపిఎం లక్ష్మిరెడ్డి, ఏపీవో మహేష్, ఐసీడిఎస్ సూపర్వైజర్ స్వరూప, హెల్త్ సూపర్వైజర్ మోహన్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ మామిడి తోటను సందర్శించిన తమిళ రైతులు

విశాలాంధ్ర-కెవి. పల్లి : తమిళనాడు రాష్ట్రం నమ్మక్కల్ జిల్లాకు చెందిన 20 మంది రైతులు ఆత్మ శాఖ ద్వారా అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం నూతన కాలువ గ్రామానికి చెందిన రైతు శివకుమార్ మామిడి తోటను సందర్శిం చారు. కలికిరి కెవికె శాస్త్రవేత్త శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రైతులు ప్రకృతి వ్యవసాయ విధి విధానాలను రైతును అడిగి తెలుసుకున్నారు. పీలేరు కు చెందిన ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోధిషావలి ఆధ్వర్యంలో రైతు గత నాలుగు సంవత్సరాలుగా జీవన ఎరువులను జీవన పురుగుమందులను మరియు బోధి షావలి సొంతంగా తయారుచేసిన అనిమల్ ద్రావణాన్ని ఉపయోగించి పండిస్తున్నానని మరియు అన్ని రకాల తెగుళ్లను పురుగులను సమర్థవంతంగా అరికట్టాలని తాను పండించిన మామిడి ని సి సి డి ఎన్జిఓ ద్వారా ఇతర దేశాలకు ఎగుమతి చేశానని రైతులకు వివరించారు. అలాగే పోషకాలకు గాను పచ్చ రొట్టె ఎరువుతో పాటు నవధాన్యాలు చల్లి దున్నుతాడని వివరించాడు. ఈ కార్యక్రమంలో నమక్కల్ జిల్లా ఆత్మ బీటీఎం శ్రీనివాసులు కలికిరి కెవికె శాస్త్రవేత్త శ్రీనివాసులు సి సి డి ఎన్జీవో భాస్కర్ రెడ్డి రైతు శివకుమార్ రైతులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె మండలం , కోళ్ళ బైలు పంచాయతీ, అమ్మచెరువు మిట్ట లోని వెలుగు వృద్ధాశ్రమంలో అప్పనిపల్లి భాస్కరాచారి , వారి తండ్రి అప్పనిపల్లి ఈశ్వరాచారి జ్ఞాపకార్థం మదనపల్లె లయన్స్ క్లబ్ వారి ద్వారా ఉచిత కంటి వైద్యశిబిర ఏర్పాటు, వృద్ధులకు, పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జిల్లా కేబినేట్ సెక్రటరీ జి. గౌతమ్ రెడ్డి ని, ఎ. భాస్కరా చారిని, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ యం. మహేష్ బాబుని, లియో క్లబ్ జోన్ చైర్ పర్సన్ భవేష్ ని, లియో క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేష్ని , లైన్స్ క్లబ్ షఫిని, లైన్స్ హాస్పిటల్ సిబ్బందిని వెలుగు సోషల్ వర్కర్ యం. గీత స్వాగతం పలికారు. తరువాత యం . గీత వృద్ధాశ్రమం కార్యక్రమాలను గురించి వివరించారు. అనంతరం వెలుగు ప్రిన్సిపాల్ పి. లీనాకుమారి వెలుగు ప్రత్యేక పాఠశాల కార్యక్రమాలను గురించి వివరించారు. అడిషనల్ డిస్ట్రిక్ట్ కేబినేట్ సెక్రటరీ జి. గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అనేది ప్రపంచంలో 200 దేశాలలో తన సేవలను విస్తరించి ఉందనీ, మదనపల్లెలో గత 40 సంవత్సరాలు గా తన సేవలను విస్తరింప చేస్తోందని లైన్స్ క్లబ్ వారిచే ఉచితంగా 20,000 వేల మందికి కంటి ఆపరేషన్లు చేశామని, సేవ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ ఉందనీ అందులో భాగంగా కంటి పరీక్షలు,తరువాత వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ రోజు మా వృద్ధాశ్రమం నందు లైన్స్ క్లబ్ వారిచే ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా దగ్గ విషయమని, కన్ను అనేది అన్ని ఇంద్రియాలలో కెల్లా అతిముఖ్యమైన దనీ చెప్పారు . లయన్స్ క్లబ్ రిఫ్రాక్షనిస్ట్ వెంకటేష్ వెలుగు వృద్ధాశ్రమంలోని 52 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 15మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్ కు అర్హులుగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జిల్లా కేబినేట్ సెక్రటరీ జి. గౌతమ్ రెడ్డి గారు , ఎ. భాస్కరా చారి గారు, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ యం. మహేష్ బాబు , లియో క్లబ్ జోన్ చైర్ పర్సన్ భవేష్ , లియో క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేష్ , లైన్స్ క్లబ్ షఫి , లైన్స్ హాస్పిటల్ సిబ్బంది, వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి , వెలుగు ప్రిన్సిపాల్ పి. లీనాకుమారి, సోషల్ వర్కర్ యం. గీత , నర్స్ యం.శాంతి వెలుగు వృద్ధాశ్రమ సిబ్బంది, వృద్ధులు, వెలుగు ప్రత్యేక పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రామాపురం : సంక్షేమాభివృద్ధిలో సీఎం జగన్ సరికొత్త అడుగులు వేశారని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రామాపురం మండలం కల్పనాయి చెరువు గ్రామంలోని, గాండ్లగుండ్ల పల్లె హరిజనవాడ. ముగిరెడ్డి గారిపల్లెలలో శ్రీకాంత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుదవారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, సమస్యలపై ఆరా తీస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో జగన్ ఇచ్చిన హామీలను తొంభై ఎనిమిది శాతం అమలుచేయడంతో ప్రతి ఇంటా సంక్షేమ బావుటా ఎగురుతోందన్నారు. గాలం గుండ్ల హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్యాభివృద్ధిపై ఆరా తీశారు. గ్రామంలో ఇంటింటికీ రెండూ లేక మూడు సంక్షేమ పథకాలు అందుతున్నాయని. ఇన్ని సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం జగన్ ప్రభుత్వమేనని, ఏ ప్రభుత్వంలోనూ ఇన్ని సంక్షేమ పథకాలును చూడలేదంటూ ఇంటింటా శ్రీకాంత్ రెడ్డికి ప్రజలు తెలుపుతున్నారు. వచ్చే ఎన్నికలలో 175 స్థానాలు సాధించడం తధ్యమని తన సంతోషాన్ని ప్రజలు వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు జనార్దన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు ఉప ఖజానా శాఖాధికారులపై కేసు

విశాలాంధ్ర-మదనపల్లె: ముగ్గురు సబ్ ట్రెజరీ అధికారులపై మంగళవారం రాత్రి మదనపల్లి టూ టౌన్ పోలీసులు కేసులు నమోదు చేశారు. ప్రభుత్వానికి తప్పుడు ధ్రువపత్రాలిచ్చి బోగస్ క్లయింల ద్వారా రూ.3 కోట్ల వరకు ప్రభుత్వ సొమ్ము కాజేసిన సబ్ ట్రెజరీ అధికారులపై కేసు నమోదు చేసినట్లు మదనపల్లె రెండో పట్టణ ఎస్ఐ చంద్రమోహన్, సీఐ మురళీకృష్ణతెలిపారు. పోలీసుల కథనం మేరకు ... మదనపల్లె, పీలేరు, తంబళ్ళపల్లె సబ్ ట్రెసరి అధికారులు మదనపల్లె బర్మా వీధిలోని వైఎస్ఆర్ అండ్ కో సంస్థ ఆడిటర్ శ్రీధర్ సాయంతో తాము చెల్లించాల్సిన దాని కంటే అధికంగా ఆదాయపన్ను కట్టేశామని బోగస్ క్లయింలు దాఖలు చేయించారు. పెద్ద మొత్తంలో ప్రభుత్వం నుంచి డబ్బు వెనక్కి తీసుకున్నారు గతంలో ఈ విషయమై పలు పత్రికల్లో నిర్ధారణ అయినట్లు వార్తలు కూడా రావడం జరిగిందన్నారు క్రమంలోనే తిరుపతి టీడీఎస్ ఆదాయపన్ను అధికారి రాజశేఖర్ మంగళవారం రాత్రి నిందితులపై ఫిర్యాదు చేశారు. తప్పుడు రికార్డులు సృష్టించి ప్రభుత్వానికి రూ. 3 కోట్లు నష్టం కలిగించినందుకు మదనపల్లె సబ్ ట్రెజరీ అధికారి శ్రీనివాసులు, తంబళ్లపల్లె సబ్ ట్రెసరి అధికారి బాలమురళీ, పీలేరు సబ్ ట్రెసరి అధికారి ఇంతీయజ్ ఆలీతో పాటు వీరికి సహకరించి ప్రభుత్వానికి తప్పుడు రికార్డులు పంపిఆదాయ పన్ను రిటన్స్ వచ్చేలా చేసిన ఆడిటర్ శ్రీధర్, అతని కార్యాలయ సిబ్బంది రమ్యలపై11 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని సీఐ పేర్కొన్నారు.

వ్యాసరాయ చెరువును పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - బి కొత్తకోట : అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష బుధవారం తంబళ్లపల్లి నియోజ కవర్గం లోని పెద్ద తిప్ప సముద్రం మండలంలోని వ్యాస రాయ చెరువును పరిశీలించారు. చెరువు మరవను పరిశీలించి అక్కడున్న ఆయకట్టు రైతులను మరవ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ మరవపోతున్న నీళ్లను మన జిల్లాకే సాగు త్రాగునీటి అవసరాలకు సద్వినియోగం చేసుకునే విధంగా నివేదికను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేది స్తామన్నారు. చెరువు కింద కాలవలను మరవ నిర్మాణ భద్రతను అక్కడే ఉన్న ఇరిగేషన్ అధికా రులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కందు కూరు పెద్ద తిప్ప సముద్రం లోనీ సచివాలయాలను పరిశీలించారు. మండలంలో జరుగు తున్న జగనన్న కాలనీలో నిర్మాణాలు వేగవంతం చేయాలని సంబంధిత బిల్లులు కూడా సకాలంలో పడేటట్టు చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్ వెంట తాహశీల్దార్ విద్యాసాగర్, ఎంపీడీవో గిరిధర్ రెడ్డి ఎంఈఓ నారాయణ, తదితరులు ఉన్నారు.

అన్ని దానల్లో కన్నా అన్నదానం మిన్న

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్ని దానాల కన్నా కడుపు నింపే అన్నదానం మిన్న అని లియన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు షేక్ మహమ్మద్ పేర్కొన్నారు. బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరి పాపులర్ షూ కంపెనీ సిబ్బంది నవాజ్ ఆర్థిక సౌజన్యంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండే రోగులకు నవాజ్ అమ్మ జ్ఞాపకార్థంగా అన్నదానం చేయడం జరిగింది.అనంతరం మహమ్మ ద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు చేయడానికి తమవంతు కృషి చేయాలని కోరారు. దాతల సహకారంతో తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక రకాల సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ద్వారా ఆసుపత్రికి పలు రకాలుగా సేవలు చేస్తున్నామని, ఎవరికి ఎలాంటి అవసరం వచ్చినా సేవ చేసేందుకు మా సంస్థ ముందు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు హరీష్ చంద్ర ,జోన్ కో ఆర్డినేటర్ లయన్ షేక్ చాన్ బాషా,నందిని ట్రావెల్స్ నాయక్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలందరికీ శుద్ధిజలం అందించడమే ధ్యేయం

- మినరల్ వాటర్ ప్లాంట్ లను ప్రారంభించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:నియోజక వర్గ ప్రజలందరికీ శుద్ధి జలం అందించడమే తమ ధ్యేయమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి పట్టణం లోని జాతీయరహదారి జూనియర్ కళాశాల గునికుంట్ల క్రాస్ రోడ్డు సమీపంలోనూ,3వ వార్డులోని లక్ష్మీ థియేటర్ బ్యాక్ సైడ్ కొత్తపల్లె ప్రాంతాలలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన 2000 ఎల్ పి హెచ్ సామర్థ్యం గల మినరల్ వాటర్ ప్లాంట్ లను శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ ప్రాంతాలలో మినరల్ వాటర్ ట్యాంకులు ఏర్పాటు కావడంపై ఆ ప్రాంత ప్రజల్లో ఆనందం వ్యక్తమయ్యింది. తమకు శుద్ధిజలం అందించినందుకు మినరల్ వాటర్ ట్యాంకుల ఏర్పాటుకు కృషిచేసిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డికి స్థానిక కౌన్సిలర్లు కు ఆప్రాంతాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, పి ఆర్ టి యు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరాజు, వైఎస్ఆర్ సిపి మదన పల్లె నియోజక వర్గ పరిశీలకులు హబీబుల్లా ఖాన్,ఫయాజ్ అహమ్మద్,అల్తాఫ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు జాకీర్ హుసేన్, నవరంగ్ నిస్సార్, నాయకులు ఎస్ పి ఎస్ రిజ్వాన్, రియాజ్, గౌస్ ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జానం రవీంద్ర యాదవ్, అన్నా సలీం, జయన్న నాయక్, భాస్కర్,వాల్మీకి సంఘు జిల్లా అధ్యక్షు డు గువ్వల బుజ్జిబాబు, జబీఉల్లా, హజరత్ ఖాదర్ వలీ పాల్గొన్నారు.

మామిడి చెట్లును నరికివేతకు కారకులను అరెస్టు చేయాలి

ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం సరికాదు

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలోని బుర్రలదిన్నె పల్లి హరిజనవాడకు చెందిన దళిత మహిళ లక్ష్మీదేవికి సంబంధించిన మామిడి చెట్లు నరికేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని ఎంపీపీ రాజమ్మ, కో-ఆప్షన్ నెంబర్ కలీంభాష, మైనార్టీ నాయకుడు రెహమాన్ ఖాన్, రామస్వామి రెడ్డిలు తెలిపారు. ఎంపీడీవో కార్యాల యంలో బుధవారం పాత్రికేయులు సమావేశంలో మండల కన్వీనర్ ను విమర్శించారు.చెట్లు నరికిన వారిని నరికించిన వారిని వదిలేసి ఎమ్మెల్యే పై వైకాపా మండల కన్వీనర్ విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. 9 సంవత్సరాలుగా మండల పార్టీ కన్వీనర్గా ఉండి ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. నరకడం ఎవరైనా సహించరని నేరమని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చట్టపరమైన శిక్ష పడేలా చూడాలని కోరారు. నష్టపోయిన మహిళకు అన్యాయం చేయాలని ఉద్దేశంతో మీరు ఉన్నారని, మంచి చేయాలని మేమున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు శ్రీనివాసులు, షరీఫ్, ఎంపీటీసీలు నసీమా భాను, సోమశేఖర్ రెడ్డి, రవికుమార్ రెడ్డి అలియాస్ చింటూ పాల్గొన్నారు.

ఆర్ఓ ప్లాంటు ఏర్పాటుకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-సుండుపల్లె : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుట్టకింద రాచపల్లి విద్యార్థులకు ఆర్ఓ వాటర్ ప్లాంట్ అనగా నీటిశుద్ధి యంత్రము ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక సహాయం చేస్తానని 14 నవంబర్ బాలల దినోత్సవం సందర్భంగా పిల్లల సౌకర్యం కోసం తక్షణం 50 వేల రూపాయలు ఇచ్చారు. అనంతరము తిరుపతిలో బుధవారం క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కలవగా డాక్టర్ బలరామరాజు పాఠశాల ఆర్వో వాటర్ప్లాంట్ ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని మరో లక్ష రూపాయలు పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. ఆర్ఓ వాటర్ ప్లాంట్కు అవసరమైన మొత్తాన్ని అందజేస్తానని త్వరలో పూర్తి చేయాలని డాక్టర్ బలరామరాజు స్కూల్ యాజ మాన్యాన్ని కోరారు. ఇందుకు ప్రధానోపాధ్యా యురాలు సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - సుండుపల్లి : ఎంపీడీవో కార్యాలయం నందు ఈఓపిఆర్డి అధ్యక్షతన మండ లంలోని అన్ని గ్రామ పం చా యతీల పంచాయతీ కార్య దర్శులు గ్రామ పంచా యతీలలో పనిచేయుచున్న క్లాస్ మిత్ర, క్లాస్ మిత్రషెడ్కు సమావేశం నిర్వ హించారు. ఈఓపీఆర్డీ రామ చంద్ర రెడ్డి మాట్లాడుతూ క్లాప్ మిత్ర అందరికీ సాలరీస్ గ్రామ పంచాయతీలో ఇస్తున్నారు కాబటి మీరు ప్రతి రోజు ఉదయం 6 నుంచి 10 గంటల వరకు సాయంత్రం 3, 6 గంటల వరకు ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరించాలని సేకరించిన చెత్తను ఎస్డబ్ల్యూబిసికి తరలించి అక్కడ సెగ్రిగేషన్ చేసి వర్మిని తయారు చేయాలన్నారు. అందరూ పంచాయతీ కార్యదర్శులు వెక్టార్ కంట్రోల్, విజువల్ క్లీనింగ్,రెవెన్యూ జనరేషన్,టాక్స్ కలెక్షన్, ఓడీఎఫ్ విలేజెస్ తుచా తప్పకుండా చూసు కోవాలన్నారు. మండల కంట్రోల్ రూమ్ ఎంపీడీవో కార్యాలయంలో ఈఓపిఆర్డి రూంలో ఏర్పాటు చేశారు. మండుస్ సైక్లోన్ వల్ల ప్రతి గ్రామ పంచాయతీలోని వీధులను నీళ్ళు నిలబడిన ప్రదేశాలలో నీళ్ల లేకుండా తొలగించి పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బ్లీచింగ్, సున్నం గ్రామ పంచాయతీలలో అందుబాటులో వుందన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో శానిటేషన్ కార్యక్రమాలు చేయాలన్నారు. ఎక్కడైనా త్రాగునీరు సరఫరా చేసే పైప్ లైన్లు లీకేజీ వుంటే తక్షణమే రిపేరు చేసి శుద్ధమైన నీటిని సరఫరా చేయాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని ప్రజలు తాగేలా ప్రచారం చేయాలన్నారు.

అంగరంగవైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర - సుండుపల్లె : గురుస్వామి ధనుంజయ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సుండుపల్లె మండల కేంద్రంలోని విరూపాక్షేశ్వర దేవస్థానంలోని శివాలయంలో ఎంతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి వారికి హెూమం నిర్వహిం చారు. అనంతరం సుండుపల్లె మండల కేంద్రంలోని గురుస్వామి డాక్టర్ ధనుంజయ రెడ్డి ఇంటి దగ్గర నుంచి ప్రత్యేక వాహనంలో అయ్యప్పస్వామిని అలంకరించి పురవీధుల్లో గుర్రంతో వేటకు వెళ్లే పందలరాజు వేషధారణతో పాటు శివుడు, వినాయకుడు, తదితర వేషధార ణలతో డప్పు వాయిద్యాల నడుమ అంగరంగవైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం జరిగింది.

అయ్యప్ప స్వామికి అభిషేక పూజలు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : మండలంలోని రామాపురం రోడ్డు మార్గంలోని నామాల గుట్టపై వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని గురు స్వాములు వెంకటేష్, గంగరాజు, నాగేంద్ర బాబు, సుధీర్ ల ఆధ్వర్యంలో బండేన్న స్వామి అప్ప స్వామి కి అభిషేక పూజలను ఘనంగా నిర్వహించారు. అభిషేక పూజల అనంతరం అయ్యప్ప భక్తులు అయ్యప్ప భజనలతో నామాల గుట్టను అయ్యప్ప నామస్మరణతో మారుమోగించారు. బండన్న స్వామి వారికి అయ్యప్ప భక్తులు పాలాభిషేకం చేసి బండన్న స్వామి వారి ఆశీస్సులను తీసుకున్నారు. రాబోయే రోజుల్లో నామాల గుట్ట మరో అయ్యప్ప స్వామి ఆలయముగా తీర్చిదిద్దుకుని భక్తులకు అయ్యప్ప దర్శనం కల్పించే భాగ్యం ఇక్కడ నుండే కలుగుతుందని బండి అన్న స్వామి తెలిపారు. మేదర పల్లెకు చెందిన భజన గురువు రవి వారి బృందం చే ఏర్పాటుచేసిన సంగీత కచేరీ అయ్యప్ప భజనలను పరవశింపజేశాయి. అనంతరం అయ్యప్ప భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు, స్థానికులు, పాల్గొన్నారు

లారీ ఢీ కొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-నందలూరు: కడప-చెన్నై ప్రధాన రహదారి నందు తమిళనాడుకు చెందిన లారీ ఓ వ్యక్తిని ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే మంగళవారం తెల్లవారు జామున నాలుగు గంటల ప్రాంతంలో ఆడపూరుకు చెందిన మాలే కుళాయప్ప (70) అను వ్యక్తి టీ తాగి వస్తూ వుండగా రాజంపేట నుండి కడపకు వెళ్తూ వున్న తమిళనాడుకు చెందిన టిఎన్ 18 ఎజెడ్ 7915 నెంబరు గల లారీ డ్రైవరు నిద్ర మత్తులో అతనిని ఢీ కొనడం జరిగింది. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ శంకర నాయక్, పోలీసు సిబ్బంది 108 ద్వారా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వారు కడప రిమ్స్కు రెఫర్ చేయడం జరిగింది. అనంతరం కడప రిమ్స్ నందు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసును నమోదు చేసుకొని

వాహనాలు వేలం ద్వారా రూ.3.05 లక్షల ఆదాయం

విశాలాంధ్ర - రామసముద్రం : అన్నమయ్య జిల్లా,రామ సముద్రం పోలీస్ స్టేషన్ ఆవరణంలో గతంలో స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం కేసులలో సీజ్ చేయబడిన ఒక టాటా ఏస్,ఒక ఆటో మరియు ఆరు ద్విచక్ర వాహనాలకు బుధవారం వేలం పాటల నిర్వహించినట్లు ఎస్.ఐ.రవీంద్రబాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి రూరల్ సీఐ శివాంజ నేయులు సమక్షంలో పైన పేర్కొన్న వాహనాలకు బహిరంగ వేలంపాటలు నిర్వహించగా,మొత్తం వాహనాలు ఆసక్తి గలవారు వేలంపాటలో సొంతం చేసుకున్నా రన్నారు.మొత్తం ఎనిమిది ద్విచక్ర వాహనాలను వేలం పాటలో సొంతం చేసుకు న్నాక జీఎస్టీతో కలిపి మొత్తం రూ.3,05,030 ఆదాయం వచ్చినట్లు ఎస్.ఐ.వెల్లడించారు.పోలీస్ శాఖ నిబంధనకు లోబడే ఈ వేలంపాటలు నిర్వహించామన్నారు.

భూ సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం

మండల సర్వసభ్య సమావేశంలో తహశీల్దార్

విశాలాంధ్ర- బి కొత్తకోట: మండల సర్వ సభ్య సమావేశం బుధవారం మండల అధ్యక్షురాలు లక్ష్మీ నరసమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు సమావేశానికి మండల ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తాహశీల్దార్ ధనుంజయులు మాట్లాడుతూ భూ సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు రైతులకు సంబంధించి పట్టా పాస్ బుక్కులు ఆన్లైన్లో వంటి సమస్యలు ఇప్పటికే పరిష్కరించామని ఇంకా రైతుల్లో ఏమన్నా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సూచించారు అలాగే భూ సర్వే తర్వాత రైతులకు సమగ్రహంగా వారికి భూహక్కు పత్రాలు అందిస్తామని దీంతో రైతులకు ఎలాంటి సమస్యలు ఉండవని అన్నారు ఇప్పటికే మండలంలో 9 గ్రామాల్లో రీ సర్వే జరుగుతున్నదని వీటిలో మూడు గ్రామాలలో 70 శాతం పూర్తయిందని ఇంకా 30 శాతం పూర్తయిన తర్వాత వారికి భూ హక్కు పత్రాలు ఇస్తామన్నారు మండలంలో లోని రైతులు ఆన్లైన్ పట్టా పాస్ బుక్ కోసం ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు అలాంటి సమస్యలు లేకుండా వారిని కార్యాలు చుట్టూ తిప్పు కోకుండా చాలావరకు పరిష్కరించామన్నారు మా సిబ్బందికి కూడా రైతుల తిప్పుకోకుండా వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూచించానన్నారు అనంతరం సింగల్ విండో అధ్యక్షులు అమర్నాథ్ మాట్లాడుతూ బి కొత్తకోట మండలానికి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని ఆయన సూచనల మేరకు అధికారులు నాయకులు మరింత అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు ముఖ్యంగా తుపానుతో పంట నష్టపోయిన రైతులకు గుర్తించి వారికి వెంటనే నష్టపరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారుకు సూచించారు అనంతరం నాయనబావి సర్పంచ్ జయరాం రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆర్టీసీ ప్రతినిధిని నిలదీశారు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ యువతలో ప్రతిభను వెలికి తీయడమే ఇంటెన్సివ్ వాలంటీర్

విశాలాంధ్ర- పీలేరు: నెహ్రూ యువ కేంద్ర చిత్తూర్ మరియు షి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక భారతి డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో ఇంటెన్సివ్ వాలంటీర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ రాష్ట్ర సంచాలకురాలు ఏ ఆర్ విజయ రావు మాట్లాడుతూ వాలంటీర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువత లో ఉన్న ప్రతిభను మరియు నైపుణ్యాలను వెలికి తీయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఇందులో భాగంగా కార్యకర్తగా నమోదు చేసుకున్న సభ్యులు తదుపరి రాష్ట్ర మరియు కేంద్ర యువజన కార్యక్రమాలకు సంబంధించి పాల్గొనవచ్చని అంతేకాకుండా వివిధ ఉపాధి అవకాశాలు కూడా పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన అధికారి బి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ వాలంటీర్ గా నమోదు చేసుకొని తమ సేవలను అందించిన యువతకు ధ్రువపత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్ర మంలో పాల్గొన్న ప్రాంతీయ గణాంకాధికారి ఎంసి బాబు రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద కార్యక్రమాలనే కాకుండా అనేక పోటీలను కూడా నెహ్రూ యువ కేంద్రాలు యువత కోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దామోదర్ రాజు మాట్లాడుతూ యువతకు ఇలాంటి అవగాహన సదస్సులు ముఖ్యమని అన్నారు. షీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పివి ఎస్లక్ష్మి మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో క్రీడలు, యువజన వ్యవహా రాలకు సంబంధించి నెహ్రూ యువ కేంద్ర అనేక కార్యక్రమాలను నిర్వహించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జాతీయ యువ కార్యకర్తలు నాగరాజ్ జ్యోత్స్నా లతో పాటు సుమారు 200 మంది యువతి యువకులు పాల్గొన్నారు.

మదనపల్లి ఎంపీడీవో ఆఫీస్ ఎదుట నిరసన

విశాలాంధ్ర- మదనపల్లి: ఏపీ గ్రామ, వార్డ్ సచివాలయ అసోసియేషన్ నాయకులు బుధవారం మదనపల్లి ఎంపీడీఓ ఆఫీసువద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. కొన్ని పత్రికల్లో వార్డు, గ్రామ సచివాలయ సిబ్బంది తప్పులపై వచ్చిన వార్తలు ఖండిస్తూ నిరసన తెలిపామన్నారు. తమంతా ముక్తఖంఠంతో కథనాలను ఖండిస్తున్నా మన్నారు. వాలంటీర్స్ వేగులు కాదని స్వచ్ఛంద సేవకులన్న విషయాన్ని గుర్తించుకోవాలని హెచ్చరించారు.

మదనపల్లి ప్రభుత్వాసుపత్రిలో బైకులు చోరీకి యత్నం

విశాలాంధ్ర- మదనపల్లి : మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో బైకుల చోరీకి యత్నించిన ఇద్దరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టూ టౌన్ ఎస్ఐ చంద్రమోహన్ వివరాల మేరకు పుంగనూరుకు చెందిన ఇద్దరు యువకులు మదనపల్లి జిల్లాఆస్పత్రి ఆవరణలో పార్కింగ్లో ఉంచిన రెండు ద్విచక్ర వాహనాలను తరలిస్తుండగా ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బంది అనుమానితులను పట్టుకున్నారు. విచారణ అనంతరం టూ టౌన్ కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వారిని పట్టుకెళ్లారు.

నేడు సెబ్ పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ వాహనాలకు వేలం

విశాలాంధ్ర- మదనపల్లి : మదనపల్లి బెంగళూరు రోడ్డు నక్కల దీన్నే తండా లో ఉన్న సెబ్ పోలీస్ స్టేషన్లో గురువారం వాహనాల వేలం పాటలు జరుగుతాయని సీఐ మురళీ కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... మదనపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాటు సారా కర్ణాటక మద్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన వివిధ వాహనాలకు వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ వేలం పాటల్లో ఉత్సాహవంతులు పాల్గొని వాహనాలను పొందవచ్చునని చెప్పారు. వేలంపాటలో వాహనాలు దక్కించుకున్న వారికి జీఎస్టీ వర్తిస్తుందన్నారు. ఉదయం 10:30 గంటలకు జరిగే బహిరంగ వేలం పాటలకు ఈ ఎస్ ఏ ఈ ఎస్ లు హాజరవుతారని చెప్పారు.

కనువిందు చేసిన ఇంద్రధనస్సు

విశాలాంధ్ర-గుర్రంకొండ: పట్టణములోని బుధవారం సాయంత్రం చినుకుల రాలుతున్న వేళ ఇంద్రధనస్సు ఆకాశంపై పెద్ద ఎత్తున కనిపించడంతో మరోపక్కల ఆహ్లాదరక మైన వాతావరణం చోటు చేసుకోవడంతో గుర్రంకొండ వాసులు ముఖ్యంగా విద్యార్థులు ప్రజలు ఇంద్రధనస్సు ఆసక్తి కరంగా చూశారు. కొద్దిసేపు పట్టణంలో అందమైన కాంతులు వెదజల్లాయి ఇలాగా దర్శనం ఇవ్వడంతో ప్రజలలో సంతోషంకి హద్దులు లేవు.

వృద్ధాశ్రమంలో అన్నదానం పండ్లు, బిస్కెట్లు పంపిణీ

విశాలాంధ్ర-రామాపురం : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ పుట్టినరోజు సందర్భంగా గాలివీడు రోడ్డు మార్గంలో ఉండే ఇండియన్ పెట్రోల్ బంక్,టోటల్ గ్యాస్ ఏజెన్సీస్, నేషనల్ హై స్కూల్ అధినేత సీనియర్ లయన్ సభ్యులు ,మాజీ రీజనల్ చైర్మన్ లయన్ అశోక్ రెడ్డి ఆర్థిక సౌజన్యంతో మండలంలోని బండపల్లె ప్రేమాలయం వృద్ధాశ్రయంలో బుదవారం పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసినట్లు అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ద్వారా నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ డబ్బులు వృధా చేయకుండా ఇలా ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు. దాత మాజి రీజనల్ చైర్మన్ లయన్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ మిల్విన్ జోన్స్ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రేమాలయం ఆశ్రయంలో మెల్విన్ జోన్స్ జ్ఞాపకార్థంగా ఆశ్రమంలో అన్నదానము, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి హరీష్ చంద్ర, జోన్ కో ఆర్డినేటర్ లయన్ షేక్ చాన్ బాషా ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర -రాజంపేట: అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా,పెనగలూరు మండలం,తూర్పు పల్లి వాస్తవ్యులు కోడూరు ఈశ్వరయ్య రాజేశ్వరి ల పెద్ద కుమారుడు కోడూరు పవన్ జన్మదినం సందర్భముగ ప్రొద్దుటూరు లోని మదర్ థెరిస్సా వృద్ధ ఆశ్రమంలో వృద్దులకు అన్నదానం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుగు ప్రభాకర్ యాదవ్, గౌరవ అధ్యక్షులు నువ్వుల మురళీ కృష్ణ మాట్లాడుతూ పార్టీలు,పబ్బులు చుట్టూ యువత డబ్బులు వృథా చెయ్యకుండా, ఆశ్రమాలలో మంచి సేవాకార్యక్రమాలు నిర్వహించా లన్నారు.యువత చెడుదారులు వెళ్లకుండా సమాజానికి దోహద పడాలని కోరారు.దాదాపుగా వెయ్యికి పైగా అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ తరుపున అన్నదాన కార్యక్రమాలు చెయ్యడం హర్ష నియమన్నారు. దాతల సహాయ సహకారాలు, సభ్యుల సాహకారాలు ఎప్పటికి మరువలేనివి ప్రభాకర్ యాదవ్ అన్నారు.